ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కర్నూలు
జిల్లా వార్తలు 5
గురువారం 13 ఫిబ్రవరి 2025

రేపు దామోదరం సంజీవయ్య జయంతి



కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించాలని నిర్ణయించినట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి తులసి దేవి బుధవారం తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ఉదయం 9 గంటలకు నంద్యాల చెక్‌పోస్టు వద్ద సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలోని ప్రజలు, దళిత నాయకులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు. ఉదయం 9 గంటలకు కలెక్టర్ కాంప్లెక్స్‌లో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం నంద్యాల చెక్‌పోస్టు సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


ఇక ఆరు గంటల పనే

● ఎండ తీవ్రత దృష్ట్యా కేంద్రం నిర్ణయం ● ఉపాధి కూలీలకు ఊరట



కర్నూలు అగ్రికల్చర్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి పనులు చేస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలకు ఉపశమనం కలిగించేందుకు ఆరు గంటలే పని ఉండేలా కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు డ్వామా పీడీ వెంకటరమణయ్య తెలిపారు. ఇప్పటి దాకా ఉదయం పూటనే కూలీ పనులు ఉండేవని, ఎండలు ఎక్కువవుతున్న కారణంగా ప్రతి రోజు ఉదయం 3 గంటలు, ఎండ చల్లబడిన తర్వాత సాయంత్రం 3 గంటలు పనులు జరిగేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇక నుంచి ఎండలు ఎక్కువగా లేని సమయంలో పని చేస్తారని, సగటు వేతనం రూ.300 ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 50వేల నుంచి 60వేల మంది ఉపాధి పనుల్లో పాలుపంచుకుంటున్నారని, జాబ్‌కార్డు ఉన్న వారందరూ పని చేసేలా చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు.

● గత ప్రభుత్వంలో ఉపాధి పనులపై అనాసక్తి: గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఏడాది మినహా, మిగిలిన నాలుగేళ్ల ఉపాధి పనులు చేయడానికి రైతులు, కూలీలు ఆసక్తి చూపలేదు కేంద్రం నిర్ణయించిన రూ.300 వేతనం అందేలా వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో కూలీలు భారీగా నష్టపోయారు. ఒక్కో కూలీ రోజుకు రూ.70 కోల్పోయినట్లు తెలుస్తోంది. సక్రమంగా ఉపాధి పనులు చేపట్టని కారణంగా గత ప్రభుత్వ హయాంలో ఏడాదికి రూ.7వేలు, రైతులు కూలీలు నష్టపోవాల్సి వచ్చింది. ఇటీవల జిల్లాలో ఉపాధి పనుల అమలుతీరును పరిశీలించేందుకు వచ్చిన ఉన్నతాధికారులు ఇకపై పూర్తిస్థాయిలో ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు, కూలీలు ప్రయోజనం పొందేలా కార్యాచరణ కార్యక్రమాన్ని సిద్ధం చేసి పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కొత్తగా దాదాపు 9వేల దాకా మేస్త్రీలు, మరో 750 దాకా ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పూడికతీత పనుల స్థానంలో వ్యవసాయ అనుబంధ పనులకు ఇక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఫారం పాండ్లు, ఫిష్ ఫాండ్లు, ట్రెంచ్ పనులు చేపట్టడం ద్వారా వేతనాలు పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌లో ఆరుగంటల వ్యవధిలో రెండు ఫోటోలు అప్‌లోడు చేయాలని ఆదేశించినట్లు డ్వామా పీడీ వెంకటరమణయ్య తెలిపారు.





ఆదోని ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి అక్రమ రవాణా చేస్తుండగా పట్టుబడిన 324 బస్తాల రాయితీ బియ్యం

చౌకచక్యంగా తరలింపు..!

ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ బియ్యం పంపిణీ చేస్తోంది. పేదల ఆకలి తీర్చే బియ్యాన్ని అక్రమార్కులు పందికొక్కుల్లా తినేస్తున్నారు. తమ అక్రమ వ్యాపారానికి సరికొత్త పంథా ఎంచుకున్నారు. లారీలు, ట్రాక్టర్లు, ఆటోల్లో చౌక బియ్యం తరలిస్తుంటే అందరికీ అనుమానం వస్తుంది.. అధికారులు దాడులు చేస్తారు.. అందుకని కొందరు వ్యక్తులను కూలీకి కుదుర్చుకుని ద్విచక్ర వాహనాలపై రహస్య ప్రాంతాలకు చేరుస్తున్నారు. అక్కడి నుంచి రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. దొరికితే దొంగలు.. లేదంటే దొరల్లా సాగిపోతున్నారు. పట్టుబడితే 6ఏ కేసులు నమోదు చేసి వదిలేస్తున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్ల వల్ల ఆ కేసులు విచారణలోనే నెలలు గడిచిపోతున్నాయి. 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో పేదల బియ్యం అక్రమ రవాణాదారులపై 6ఏ కింద 21 కేసులు నమోదు చేశారు. అందులో ఏడు కేసుల్లో మాత్రమే క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఆ వివరాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- అక్రమంగా రవాణా చేస్తున్న పేదల బియ్యం
- పట్టుబడితే 6ఏ కేసులతోనే సరి
- ఏడాదిలో 21 కేసులు నమోదు
- అందులో ఏడింటిలోనే క్రిమినల్ కేసులు
- గోదాముల్లో మగ్గుతున్న పట్టుబడిన బియ్యం



ఆదోని నుంచి కర్ణాటకకు అక్రమంగా తరలిస్తుండగా.. మంత్రాలయం మండలం మాధవరం చెక్ పోస్టు వద్ద అధికారులు సీజ్ చేసిన బియ్యం లారీ (ఫైల్)

కర్నూలు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పౌర సరఫరాల (సివిల్ సప్లయ్) శాఖ పర్యవేక్షణలో 1,233 నిత్యావసర సరుకుల పంపిణీ దుకాణాలు ఉన్నాయి. 6.71 లక్షలు రేషన్ కార్డుదారులు ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత బియ్యం, రూపాయికి కిలో బియ్యం పథకాలు ద్వారా నెలకు 10-11 వేల మెట్రిక్ టన్నుల బియ్యం పేదలకు పంపిణీ చేస్తున్నారు. కుటుంబంలో ఎందరున్నా.. ఒక్కొక్కరికి ఐదు కిలోలు చొప్పున లెక్కకట్టి ఇస్తున్నారు. కనీసం మద్దతు ధరకు వరి ధాన్యం సేకరణ, మిల్లు ఆడించడం, రవాణా, గోదాముల అద్దె.. ఇలా వివిధ రూపాల్లో రూపాల్లో కిలో బియ్యానికి రూ.46 ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ లెక్కన ఒక్క కర్నూలు జిల్లాకే నెలకు సరాసరి రూ.45-46 కోట్ల చొప్పున ఏటా రూ.550 కోట్లకు పైగా రాయితీ బియ్యం రూపంలో ప్రభుత్వం వెచ్చిస్తోంది. పేదలకు ఆహార భద్రత కల్పించాలనే ఆశయంతో ఒక జిల్లాకే ఏడాదికి రూ.550 కోట్లకు పైగా ఖర్చు చేస్తుందంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని వేల కోట్లు ఖర్చు చేస్తుందో ఇట్టే తెలుస్తోంది. ప్రభుత్వం ఉన్నతాశయంతో పంపిణీ చేస్తున్న రాయితీ బియ్యంపై అక్రమార్కులు పందికొక్కులా వాలిపోతున్నారు. రాజకీయ అండతో రాయితీ బియ్యం అక్రమంగా సరిహద్దులు దాటిస్తున్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు అండతో బియ్యం అక్రమ రవాణా చేస్తే.. తాజాగా ఎన్డీఏ కూటమి నాయకుల అండతో సరిహద్దులు దాటిస్తున్నారు.

మిగతా 6వ పేజీలో

6ఏ కేసులతో సరిపుచ్చుతున్నారు

జిల్లాలో రేషన్ మాఫియా యథేచ్ఛగా సాగుతోంది. డీలర్లు, ఎండీయూ వాహనదారులు, బియ్యం అక్రమార్కులు కుమ్మక్కై పేదలకు ఇళ్లకు చేరాల్సిన బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేసేవారు. దీంతో డీలర్ల వద్దనే తనిఖీలు చేసి అక్రమాలు జరిగితే చర్యలు తీసుకునేవారు. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఇంటి వద్దకే బియ్యం అంటూ ఎండీయూ వాహనాలను తీసుకొచ్చారు. దీంతో సివిల్ సప్లయ్ అధికారులు తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారు. పోలీసులు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకుంటే తప్పా సివిల్ సప్లయ్ అధికారుల దాడులు చేసి పట్టుకున్న సంఘటనలు తక్కువే. పట్టుబడితే 6ఏ కేసులు నమోదు చేసి మమ అనిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో రాయితీ బియ్యం అక్రమదారులపై 6ఏ కేసులు 21 నమోదు చేశారు. రూ.69.37 లక్షల విలువైన 1,516 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం (సీజ్) చేసుకున్నారు.

తగ్గిన నీటి ప్రవాహం

● గోనెగండ్ల సెక్షన్‌కు 19 క్యూసెక్కులే రాక
● పంటలు ఎండుతుండడంతో రైతుల ఆందోళన



గోనెగండ్ల సెక్షన్‌కు చేరిన 19 క్యూసెక్కుల నీరు

గోనెగండ్ల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర డ్యాం నుంచి ఎల్లెల్సీకి విడుదలయ్యే నీరు నాలుగు రోజులుగా పూర్తిగా తగ్గిపోయింది. దీంతో దిగువ కాలువకు నీరు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. బుధవారం గోనెగండ్ల సెక్షన్‌కు 19 క్యూసెక్కులు మాత్రమే నీరు విడుదలైంది. గుడికల్లు చెరువులో నీటి మట్టం పడిపోవడంతో కింద ఉన్న సెక్షన్‌లకు నీటి విడుదల నిలిచిపోయినంత పని జరిగింది. గోనెగండ్ల సెక్షన్‌కు రోజుకు 175 క్యూసెక్కులు విడుదల కావాల్సి ఉండగా గత సోమవారం 34 క్యూసెక్కులు, మంగళవారం 22 క్యూసెక్కులు బుధవారం 19 క్యూసెక్కులకు పడిపోయింది. దీంతో గోనెగండ్ల ఎల్లెల్సీ సెక్షన్ కింద సాగు చేసిన పంటలకు నీరందక ఎండుముఖం పట్టాయి. ఈ రబీ సీజన్‌లో గోనెగండ్ల సెక్షన్ కింద 7,900 ఎకరాలకుగాను దాదాపు 7,000 ఎకరాల వరకు సాగైంది. అయితే పంట చేతికి అందే సమయంలో నీటి విడుదల నిలిచి పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కాలువకు చేరిన 19 క్యూసెక్కులను పీడీ కాలువకు మాత్రమే ఇరిగేషన్ అధికారులు మళ్లించారు. మిగతా కాలువలకు నీరు విడుదలను నిలిపివేశారు. గోనెగండ్ల సెక్షన్‌కు నీరు సక్రమంగా చేరక పోవడంతో దిగువ ఆయకట్టు అయిన కోడుమూరు సెక్షన్‌కు గత వారం రోజులుగా నీటి విడుదలను అధికారులు నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఎల్లెల్సీ కింద వేరుశనగ, మిరప, మినుములు, మొక్కజొన్న, కందులు, తదితర పంటలను రైతులు సాగు చేసుకున్నారు. అయితే వేరుశనగ, కంది పంటలను మాత్రం రైతులు కోత కోసుకున్నారు. కాగా మిరప, మినుములు, మొక్క జొన్న పంటలు కోత దశలో ఉన్నాయి. వారికి చివరి తడి కట్టడం అవసరం అవుతుంది. కాలువలో నీరు లేకపోవడంతో పంటలు పొలంలో ఉన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. కర్ణాటక ప్రాంతంలో రైతుల వరి కోతలు పూర్తి చేసుకొని మరో రకం పంటను సాగు చేసుకునేందుకు గాను నీటి వాడుకుంటున్నట్లు సమాచారం. దీంతో ఆంధ్రకు వచ్చే నీటి మట్టం పూర్తిగా తగ్గినట్లు తెలుస్తోంది. ఈ రబీ సీజన్‌లో గోనెగండ్ల సెక్షన్‌కు 175 క్యూసెక్కుల నీరు విడుదల కావాల్సి ఉంది. అయితే నాలుగైదు రోజులుగా సక్రమంగా నీరు విడుదల కాకపోవడంతో కాలువలో నీటి మట్టం పడిపోయింది. గోనెగండ్ల సెక్షన్ ఇరిగేషన్ అధికారులు కోడుమూరుకు నీటి విడుదలను నిలిపివేశారు. దీంతో కోడుమూరు ఆయకట్టు రైతులు సైతం ఆందోళన చెందుతున్నారు. గోనెగండ్ల, అలువాల, తదితర తాగునీటి పథకాలకు కూడా నీటి విడుదల నిలిచిపోయింది.

ఎండు మిర్చి ధర పతనం

క్వింటం గరిష్ఠం రూ.13,211



విక్రయానికి వచ్చిన ఎండుమిర్చి బస్తాలు

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఎండుమిర్చి ధరలు మరింత పతనమయ్యాయి. రోజు రోజుకూ మార్కెట్లో ఎండు మిర్చి ధరలు దిగజారుతూ బుధవారం ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గరిష్ఠ ధర కేవలం రూ.13,211 మాత్రమే పలికింది. సాగు కోసం రూ.లక్షల పెట్టుబడి పెట్టి, ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొని వచ్చిన అరకొర దిగుబడిని విక్రయానికి తీసుకొస్తే వ్యాపారులు తక్కువ ధరకు కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదని, అప్పులపాలు అవుతున్నామని వాపోతున్నారు. ప్రభుత్వమే ఎండుమిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. 1228 ఎండు మిర్చి బస్తాలు విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.3వేలు, గరిష్ఠ ధర రూ.13,211, మధ్యస్థ ధర రూ.10,500 పలికింది.

వైభవంగా గిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న అధికారులు, అర్చకులు

శ్రీశైలం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): శ్రీశైల మహా క్షేత్రంలో బుధవారం పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీగిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం ఘనంగా నిర్వహించింది. సాయంత్రం స్వామి, అమ్మవార్ల మహామంగళ హారతుల అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో ఊరేగింపుగా గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమై గంగాధర మండపం, అంకాళమ్మ ఆలయం, నంది మండపం, మల్లికార్జున సదనం, బయలు వీరభద్రస్వామి ఆలయం, అక్కడి నుంచి వలయదారి మీదుగా గణేశ్ సదనం, సారంగధర మండపం, గోశాల, మల్లమ్మ కన్నీరు, మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనం చేరుకొని తిరిగి నంది మండపం చేరుకోవడంతో శ్రీశైల గిరి ప్రదక్షిణ కార్యక్రమం ముగిసింది. క్షేత్రపరిధిలోని ప్రాచీన మఠాలు, ఆలయాలను భక్తులచే దర్శింపచేస్తూ భక్తులలో ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తూ, క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహిస్తుంది. ఇల కైలాసంగా ప్రసిద్ధమైన శ్రీశైల మహా క్షేత్రంలో గిరిప్రదక్షిణ చేయడం ఎంతో ఫలదాయకమని భక్తుల నమ్మకం.



ప్రాభవం కోల్పోతున్న బంగినపల్లి

- ఏటా తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- పెరిగిన పెట్టుబడులతో రైతు కుదేలు
- నిలకడ లేని ధరలతో అతలాకుతలం

బనగానపల్లె, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సాగయ్యే మామిడిలో 70 శాతం బంగినపల్లి రకమే. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 5.8 లక్షల హెక్టార్లలో వివిధ రకాల మామిడి సాగవుతోంది. ఆధునిక విధానాలు అవలంబిస్తూ జూన్ నుంచి డిసెంబరు వరకు మామిడిని సాగు చేస్తున్నారు. ఉష్ణ మండలపు ఈ పంట అన్ని నేలల్లో సాగవుతుంది. ఉమ్మడి జిల్లాల్లో ఒకప్పుడు ఒకప్పుడు 16 వేల హెక్టార్లకు పైగా బంగినపల్లి మామిడిని సాగు చేసేవారు. అయితే ప్రస్తుతం 12,270 ఎకరాలకు మామిడి పంట విస్తీర్ణం తగ్గిపోయింది. నంద్యాల జిల్లాలో 8,396 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 3,874 ఎకరాలకు పడిపోయింది. బనగానపల్లె ప్రాంతంలో సుమారు 121 ఏళ్ల క్రితం బనగానపల్లె నవాబులు 1500 ఎకరాల్లో సాగు చేశారు. ఒకప్పుడు బనగానపల్లె ప్రాంతంలో 4వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మామిడి బనగానపల్లె ప్రాంతంలో ఏటేటా తగ్గి ప్రస్తుతం 225 ఎకరాలకు పడిపోయింది. బనగానపల్లె మండలంలో ప్రస్తుతం కేవలం 225 ఎకరాల్లో, బేతంచెర్ల మండలంలో 600 ఎకరాల్లో, ఓర్వకల్లులో 1111 ఎకరాల్లో, డోన్‌లో 2484 ఎకరాల్లో, ప్యాపిలిలో 805 ఎకరాల్లోను సాగు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, వివిధ రకాల తెగుళ్లు మామిడికి వస్తుండడం, పంట సరిగా రాకపోవడంతో మామిడి రైతులు నష్టపోయారు. మామిడి చెట్లను కొట్టివేసి సాగుభూములుగా మార్చుకుంటున్నారు. దీనికి తోడు ఎస్సార్బీసీ, కెసీ కెనాల్ వంటి సాగునీరు రైతులకు అందుబాటులోకి రావడంతో, మార్కెట్‌లో ఆశించినంత ధరలు లేకపోవడంతో రైతులు మామిడి పంటను కొట్టివేసి మొక్కజొన్న, మినుము, సన్‌ఫ్లవర్, మిరప తదితర పంటలను సాగు చేస్తున్నారు. దీంతో మామిడి విస్తీర్ణం ఏటేటా తగ్గిపోతోంది.

బంగినపల్లి మామిడికి దేశవ్యాప్త ప్రసిద్ధి

బంగినపల్లె మామిడికి దేశవ్యాప్తంగా పేరుంది. బనగానపల్లె మం డల పరిధిలోని యాగంటిపల్లె, పసుపల, క్రిష్ణగిరి, జోలాపురం, బనగానపల్లె, ఇల్లూరుకొత్తపేట, చిన్నరాజుపాలెం తదితర గ్రామాల్లో బంగినపల్లె మామిడి పంటలను రైతులను పండిస్తున్నారు. అలాగే బేతంచెర్ల మండలంలో ఎంబాయి, రేపల్లె, వీరాయిపల్లె, ఆర్ఎస్‌రంగాపురం, ముస లాయిచెర్వు గ్రామాల్లో ఓర్వకల్లు, డోన్, ప్యాపిలి, బండి ఆత్మకూరు, తదితర మండలాల్లో పండిస్తారు. ప్రతి ఏటా వేసవి కాలంలో మండీల్లో పసుపు పచ్చగా నిగనిగలాడే మామిడి పండ్లు చూస్తే వెంటనే తినేయాలనిపిస్తుంది. అందునా బంగినపల్లి బేనిషాన్ మామిడి పండ్లకు మరింత గిరాకీ ఉంటుంది. ఈ ప్రాంతంలో ఎక్కువగా బంగినపల్లి బేనిషాన్‌తో పాటు మల్లిబా, దిల్ పసంద్, రెడ్డి పసంద్, నూఫ్లీ, ఊరగాయలకు పనికివచ్చే చిన్న ఆచారి, పెద్ద ఆచారి రకాలు విస్తారంగా పండుతాయి. మేనెలల్లో వీటి రుచి అపారం.



విరగగాసిన మామిడి పూత

నోరూరించే బంగినపల్లి మామిడి పండ్లను సాగు చేసిన రైతులు ఉసూరుమంటున్నారు. ఈ రకం మామిడికి దేశవ్యాప్తంగా ఎంతో పేరున్నది. బంగినపల్లె, తోతాపురి, సువర్ణరేఖ తదితర రకాల మామిడిని రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో బంగినపల్లె మామిడి సుప్రసిద్ధం. ఇందులో కూడా బంగినపల్లి బేనీషా అగ్రస్థానంలో ఉంటుంది. జిల్లాలో సుమారు 10వేల ఎకరాల్లో బంగినపల్లె మామిడి పంటను రైతులు సాగు చేస్తున్నారు. అయితే ఏటేటా మామిడి విస్తీర్ణం తగ్గిపోతోంది. సాగు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ఆ ప్రకారంగా మార్కెట్‌లో ధరలు లేక రైతులు దివాలా తీస్తున్నారు.

పెరిగిపోతున్న సాగు ఖర్చులు: నానాటికీ మామిడి పంట సాగు చేయడానికి పెట్టుబడులు ఏటేటా పెరుగుతున్నాయి. దీంతో రైతలకు మామిడి సాగు భారంగా మారి రైతులు కుదేలయ్యారు. ఎకరాకు రైతు రూ.50వేల వరకు పెట్టుబడులకు ఖర్చవుతోంది. రసాయనిక ఎరువులు, పురుగు మందులు, కూలీలు, రవాణా తదితర ఖర్చుల ఏటా పెరుగుతున్నాయి. అయితే ఇంత కష్టపడ్డా ప్రకృతి కారణాల వల్ల పంట పండకుంటే రైతులు అప్పుల పాలవుతున్నారు. పూత దశలో రైతులు చెట్లకు రైతులు నీరు పెట్టడం, 8 నుంచి పది సార్లు పూత మందులు కొట్టడం, యాజమాన్య పద్ధతులు సరిగా పాటించకపోవడంతో పంట చేతికి రావడం లేదు. వచ్చినా అరకొరగా వస్తుండడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు. దీనికి తోడు పంట చేతికొచ్చే సరికి ధరలు సరిగా లేకపోవడంతో మామిడి రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. దళారీ వ్యాపారులు చెప్పిన ధరలకే మామిడి పండ్లను అమ్ముకోవాల్సి దుస్థితి రావడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుతున్నారు.

పూత నిలబెట్టుకోవడానికి నానా అవస్థలు : మామిడి పూత నిలబెట్టుకోవడానికి మామిడి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పూత సరిగా రాకపోవడం, వచ్చినా చీడపీడల వల్ల దెబ్బతినడంతో రైతులు నష్టపోతున్నారు. ఒక వేళ కాయ చేతికి వచ్చినా ధరలు లేక రైతులు దెబ్బతింటున్నారు. ముఖ్యంగా బనగానపల్లె, బేతంచెర్ల, డోన్, ప్యాపిలి, బండి ఆత్మకూరు, ఓర్వకల్లు, పాణ్యం మండలాల్లో ఉన్న మామిడి పంటలో లాభాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టారు. బనగానపల్లె, పాణ్యం ప్రాంతంలో ఎస్సార్బీసీ కాల్వలకు నీరు రావడంతో రైతులు మామిడి పంటలను చెరిపేసి మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటలపై దృష్టి సారించారు. ఈ మామిడి సీజన్‌లో గత నవంబరు, డిసెంబరు నెలలో కురిసిన తుఫాన్ వల్ల పూత రాలిపోయింది. తిరిగి జనవరి, ఫిబ్రవరి నెలల్లో చలిగాలులు, చల్లని వాతావరణం వల్ల పూత రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే పూత నిలబెట్టుకోవడానికి రైతులు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల మొగ్గు



మామిడి పంటలో ఆదాయాలు రాకపోవడంతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు. సాగునీటి అవకాశాలు పెరగడంతో రైతులు మామిడిచెట్లను కొట్టివేసి మొక్కజొన్న, మినుము, పెసర, మిరప తదితర పంటలు సాగు చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఎస్సార్బీసీ, కెసీ కెనాల్, తెలుగుగంగ పంట కాల్వల ద్వారా సంవత్సరానికి రెండు పంటలు సాగు చేసుకొనే అవకాశం ఉండటంతో రైతులు మామిడి చెట్లను తొలగించి వేరే పంటలు సాగు చేస్తున్నారు.

-రఘువరన్, హార్టికల్చర్ అధికారి, బనగానపల్లె

ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

నంద్యాల ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందడానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి తెలిపారు. అర్హులైన విద్యార్థులు మార్చి 6వ తేదీలోపు కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1వ తేదీన హాల్ టికెట్‌లను జారీ అవుతాయని తెలిపారు. ఏప్రిల్ 6వతేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. 5వ తరగతి విద్యార్థుల కోసం జూపాడుబంగ్లా బాలుర గురుకులంలో 80, బాలికల గురుకులంలో 80, డోన్ బాలుర గురుకులంలో, కోవెలకుంట్ల బాలికల గురుకులంలో 80, ఆళ్లగడ్డ పడకండ్లలోని బాలికల గురుకులంలో 80, లక్ష్మాపురంలో బాలికల గురుకులంలో 80, ఆళ్లగడ్డ రెగ్యులర్ బాలికల గురుకులంలో 80 సీట్లు ఉన్నాయన్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జూపాడుబంగ్లా బాలుర గురుకులంలో 80, డోన్ బాలుర గురుకులంలో 80, కోవెలకుంట్ల బాలికల గురుకులంలో 80, డోన్ బాలికల గురుకులంలో 80, లక్ష్మాపురం బాలికల గురుకులంలో 80, పడకండ్ల బాలికల గురుకులంలో 80, ఆళ్లగడ్డ రెగ్యులర్ బాలికల గురుకులంలో 80 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వీటిలో రిజర్వేషన్‌ల ప్రకారం ప్రతి గురుకుల పాఠశాలలో ఎస్సీలకు 60, బీసీ-సి లకు 10, ఎస్టీలకు ఐదు, బీసీలకు 4, ఓసీలకు ఒకటి చొప్పున భర్తీ చేస్తామని కోఆర్డినేటర్ శ్రీదేవి తెలిపారు.

శ్రీశైలంలో విజిలెన్స్ తనిఖీలు

సున్నిపెంట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): శ్రీశైల దేవస్థానం పరిధిలో 2021-2024 జరిగిన వివిధ అభివృద్ధి పనులపై ఫిర్యాదు మేరకు విజిలెన్సు అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. దేవస్థానం ఇంజనీరు విభాగం రూ.50 కోట్ల వ్యయంతో చేపట్టిన గణేష సదన్ భవన నిర్మాణం, గణేష సదన్ చుట్టూ నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించి నమూనాలను సేకరించారు. వీటితోపాటు నక్షత్ర వనం, రూ.5 కోట్ల అంచనా వేయంతో సరిహద్దుల ఏర్పాటు పనులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. రెండు రోజుల పాటు విజిలెన్స్ డీఈ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించనున్నారు.



తనిఖీ చేస్తున్న అధికారులు

బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

మహానంది, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మహానందిలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఉత్సవాల ప్రత్యేకాధికారి రామాంజనేయులు పరిశీలించారు. బుధవారం మహానంది ఆలయ పరిసరాల్లో భక్తుల ఏర్పాట్లల్లో భాగంగా క్షేత్రంలో జరుగుతున్న పలు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లల్లో భాగంగా కొన్ని మార్పు, చేర్పులను ప్రత్యేకాధికారి దేవస్థానం ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసులుకు సూచించారు. శివరాత్రి నాటికి భక్తులకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు కల్పించాలని చెప్పారు. అనంతరం దేవస్థానం ప్రధాన కార్యాలయంలో ఆలయ ఈవోతో శివరాత్రి ఏర్పాటు పనులపై చర్చించారు. ఈనెల 18వ తేదీన మహానంది శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై మహానంది దేవస్థానం కార్యాలయంలో కో ఆర్డినేషన్ సమావేశం నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



మహానందిలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రామాంజనేయులు

నల్లమలను సందర్శించిన డిప్యూటీ డైరెక్టరు అనురాగ్ మీనా

రుద్రవరం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అటవిలో భాగంగా రుద్రవరం రేంజ్‌లో నంద్యాల ఫారెస్టు శాఖ డిప్యూటీ డైరెక్టరు అనురాగ్‌మీనా బుధవారం సందర్శించారు. రేంజ్ పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలించారు. వృక్ష సంపదను పరిశీలించారు. నాగంబావి నుంచి ఉల్లెడ వరకు, బోరింగ్ రస్తా నుంచి పాములేటి నరసింహస్వామి దేవాలయం వరకు జరిగే అభివృద్ధి పనులను పరిశీలించారు. వన్యప్రాణులకు హానీ జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే వృక్ష సంపదను కాపాడాలన్నారు. ఆయన వెంట రేంజర్ శ్రీపతినాయుడు ఉన్నారు.

భవన నిర్మాణ అనుమతులు ఇక సులువు

కొత్తగా ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీం



నంద్యాల మున్సిపాలిటీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ అనుమతులు ఇక సులువు కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీం(ఎస్‌సిఎస్) 25 పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ స్కీంలో భాగంగా 18 మీటర్లు లోపు భవన నిర్మాణ అనుమతులు లైసెన్స్ టెక్నికల్ పర్సనల్(ఆర్కిటెక్ట్/ఇంజనీర్) నుంచి పొందవచ్చు. మున్సిపల్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్ అర్బన్ లోకల్ బాడీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు పరిధిలో జరిగే నిర్మాణాలు ఎస్‌సీఎస్ స్కీంలోకి వస్తాయి. భూమి యజమాని లేదా లీజుదారు/పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్లు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆమోదిత లేఅవుట్లలోని ప్లాట్లు, ఏఎల్ఆర్ఎస్ 2008, ఎల్ఆర్ఎస్ 2020 ద్వారా రెగ్యులైర్ చేయబడిన లేఅవుట్లు, గ్రామ కంఠం, గ్రామ సైట్లు, ఇప్పటికే అనుమతి ఉన్న భవనాల పునరుద్ధరణకు మాత్రమే ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీంలో దరఖాస్తు చేసుకోవాలి. సీఆర్‌జెడ్ ప్రాంతాలు, అనధికార లేఅవుట్లు, మాస్టర్ ప్లాన్ నిషిద్ధ ప్రాంతాల పేరు మీద దరఖాస్తుకు అర్హత లేదు. సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియకు లైసెన్స్ టెక్నికల్ పర్సనల్(ఆర్కిటెక్ట్/ఇంజనీర్) లు స్వీయ ధృవీకరణ పత్రంలో సంతకం చేసి ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టమ్ (ఓబీపీఎస్)ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. స్లాబ్ ఇన్స్ట్రక్షన్ (ప్లింత్ స్థాయి) ఎల్‌టీపీ, ఓబీపీఎస్ రిపోర్టును ఏడు రోజుల్లోగా సమర్పించాలి. నిర్మాణం పూర్తైన తర్వాత ఎల్‌టీపీ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను ఓబీఎస్‌లో సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే అనుమతి రద్దు చేయటంతో పాటు ఎల్‌టీపీ 5 సంవత్సరాలు నిషేధిస్తారు. వివరాలను హెచ్‌టీపీపీఎస్//జీటఐఆర్.ఏపీ.జీఓవీ.ఇన్‌లో పరిశీలించవచ్చు.

లోపాలు సరిదిద్దాలి

స్కీం బాగానే ఉంది కానీ కొన్ని లోపాలు ఉన్నాయి వాటిని సరిదిద్దాలి సర్క్యులేషన్ ప్యాటరన్ అమలు పరచాలి. రెండు సెంట్ల భవన నిర్మాణంలో మున్సిపల్ అనుమతులు అవసరం లేదు అంటోంది సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీం. కాని మున్సిపల్ అధికారులు తమకు ఈ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవని అంటున్నారు. ఇది చిన్న ఇళ్ల నిర్మించుకునే వారికి ఆటకంగా మారింది. ప్రభుత్వం ఈ సమస్యను త్వరంగా పరిష్కరించాలి. సెల్ఫ్ డిక్లరేషన్ నియమయం ఆచరణలో కష్టమే. ఎందుకంటే వివిధ కారణాల వల్ల కొన్ని చోట్ల యజమానులు ఒప్పందం మేరకు సమయానికి ఇళ్లు కట్టలేకపోవచ్చు. అప్పుడు ఇంజనీర్లకు ఇబ్బంది అవుతుంది. ఇంజనీర్ల లైసెన్స్ 5 సంవత్సరాలు రద్దును పరిశీలించాలి, ఏవరో చేసిన తప్పుకు ఇంజనీర్ లైసెన్స్ రద్దు చేయటం సబబు కాదు. ఈ ఇబ్బందులను లోపాలను సరిదిద్దగలిగితే సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీం మంచిదే.

- సుధీర్, లైసెన్స్‌డ్ ఇంజనీర్

చౌకచక్యంగా తరలింపు..!



తుగ్గలి మండలం జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు సీజ్ చేసిన రేషన్ బియ్యం లారీ (ఫైల్)

(5వ పేజీ తరువాయి)

21 6ఏ కేసుల్లో ఏడు కేసుల్లో మాత్రమే క్రిమినల్ కేసులు నమోదు చేశారు. జేసీ కోర్టులో 6ఏ కేసులు విచారణలో అంతులేని జాప్యం అక్రమార్కులకు వరంగా మారుతోంది. రాజకీయ అండతో కేసు కొట్టేసుకోవచ్చులే అనే ధీమాతో బియ్యం సరిహద్దులు దాటిస్తున్నారు. డీలర్లు, ఎండీయూ వాహదారులపై నిఘా పెట్టాలని, అక్రమాలు వెలుగులోకి వస్తే 6ఏ కేసులతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టులు చేస్తే తప్పా బియ్యం మాఫియాకు కళ్లెం వేయలేమని పలువురు పేర్కొంటున్నారు. ఆదోని, ఆలూరు, పత్తికొండ, డోన్ అడ్డాగా బియ్యం మాఫియా పెట్రేగిపోతోంది.

గోదాముల్లో మగ్గుతున్న బియ్యం


ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఆరు నెలలు, అంతకు ముందు ఆరు నెలలు నుంచి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన పేదల బియ్యం 1,516 క్వింటాళ్లు సహా వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టుబడిన 2,784 క్వింటాళ్లు కలిపి 4,300 క్వింటాళ్లు (430 టన్నులు) పేదల బియ్యం వివిధ ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్లలో నిల్వ ఉన్నాయి. పేదల బియ్యం కోసం ప్రభుత్వం కిలోకు రూ.46 ఖర్చు చేస్తోంది. ఈ లెక్కన గోదాముల్లో మగ్గుతున్న పట్టుబడిన బియ్యం విలువ రూ.1.96 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. బహిరంగ వేలం (పబ్లిక్ ఆక్షన్) ద్వారా పట్టుబడి బియ్యం విక్రయించి వచ్చిన ఆ డబ్బును ఖజానాలో జమ చేయాల్సిన అధికారులు ఆ దిశగా తీసుకుంటున్న శూన్యమే అనే చెప్పాలి.

జిల్లాలో రేషన్ కార్డులు, బియ్యం కోటా వివరాలు

వివరాలు	కర్నూలు
రేషన్ షాపులు	1,233
ఎండీయూ వాహనాలు	409
రేషన్ కార్డుదారులు	6,76,206
బియ్యం కోటా నెలకు	11,845 టన్నులు

పేదల బియ్యం అక్రమ రవాణాలో 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు వివరాలు కొన్ని

- ఆదోని పట్టణంలో పేదల బియ్యం రవాణా చేస్తున్న కోసిగికి చెందిన రాఘవేంద్ర, గోవిందమ్మల నుంచి 5.27 క్వింటాళ్ల సివిల్ సప్లయ్ బియ్యం, రవాణా చేసే వాహనాన్ని సీజ్ చేశారు.
- కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామం సమీపంలో పేదల బియ్యం అక్రమ రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసి 135 బస్తాలు (54 క్వింటాళ్లు) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. లారీ ఓనర్ ప్రేమ్ సీలోరియాతో పాటు మద్దిలేటిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.
- పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో 52 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసి అరుణాక్షి, రామకృష్ణలపై క్రిమినల్, 6ఏ కేసు నమోదు చేశారు.
- తుగ్గలి మండలం రాంపల్లి వద్ద పేదల బియ్యం అక్రమ రవాణా చేస్తున్న లారీ, ఓ కారును సీజ్ చేసి 1,100 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన డి.శంకర్, శివప్రసాద్, తుగ్గలి మండం రాంపల్లికి చెందిన భాస్కరరెడ్డి, డోన్ మండలం చింతలపేటకు చెందిన వడ్డె సురేశ్‌లపై 6ఏ, క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో జేసీ కోర్టులో రూ.4 లక్షలు పెనాల్టీ వేసినట్లు తెలుస్తోంది.
- కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల పేదల బియ్యం స్వాధీనం చేసుకొని కె.మహేశ్, జయప్రకాశ్‌నాయుడు, ఇర్ఫాన్‌పై కేసులు నమోదు చేశారు.
- మంత్రాలయం మండలం మాధవరం చెక్‌పోస్టు వద్ద కర్ణాటకకు తరలిస్తున్న బియ్యం లారీని సీజ్ చేసి 80 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. చింతకుంట శ్రీకాంత్‌పై కేసు నమోదు చేశారు. అలాగే.. ఆస్పరిలో జోహారాపుం రోడ్డు వద్ద 14 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేశారు.
- ఆదోని పట్టణ డాణాపురం రోడ్డులో పేదల బియ్యం రవాణా చేస్తున్న వాహనం సీజ్ చేసి 3.20 క్వింటాళ్లు బియ్యం స్వాధీనం చేసుకున్నారు. షేక్ షబ్బీర్‌పై కేసు నమోదు చేశారు. మరో కేసులో 3.51 క్వింటాళ్ల బియ్యం, వాహనం సీజ్ చేసి అబ్దుల్ రహీమాన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారని అధికారుల ద్వారా తెలిసింది.



పత్తికొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము

రెండు వారాల్లో వేలం వేస్తాం



పేదల బియ్యం అక్రమ రవాణాను అడ్డుకొని 430 టన్నులు (4,300 క్వింటాళ్లు) వివిధ ఎంఎల్ఎస్ గోదాముల్లో నిల్వ చేశాం. 2024 జనవరి నుంచి పోయిన జనవరి వరకు 1,516 క్వింటాళ్లు సీజ్ చేశాం. 6ఏ కింద 21 కేసులు నమోదు చేశాం. అందులో ఏడు కేసుల్లో క్రిమినల్ కేసులు కూడా పెట్టాం. సీజ్ చేసిన బియ్యం రెండు వారాల్లోగా పబ్లిక్ ఆక్షన్ ద్వారా అమ్మకాలు చేస్తాం. రాయితీ బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెట్టాం. ఎక్కడైనా బియ్యం అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిస్తే పక్కా సమాచారం ఇస్తే తక్షణమే దాడులు చేస్తాం.

- రఘువీర్, జిల్లా మేనేజరు, పౌర సరఫరాల శాఖ, కర్నూలు

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్స్

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు బుధవారం జరిగాయి. ఈ పరీక్షలకు ఉదయం 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 3837 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా ఇందులో 3724 మంది హాజరయ్యారు. 113 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్ పరీక్షలకు 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం విద్యార్థులు 3353 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో 3304 మంది పరీక్షకు హాజరు కాగా, 49 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఆర్ఐవో కన్వీనర్ గురువయ్య శెట్టి, డీవీఈవో పరమేశ్వరరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జి. లాలెప్ప, డీఈసీ సభ్యులు నాగభూషణం రెడ్డి, పద్మావతి, స్క్వాడ్ సభ్యులు పర్యవేక్షించారు.

విశ్రాంత కోర్టు ఉద్యోగి నుంచి రూ.53.54 లక్షలు స్వాహా

• కేసు నమోదు

కర్నూలు క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కింగ్ మార్కెట్‌కు చెందిన హేమంతకుమారి అనే విశ్రాంత కోర్టు ఉద్యోగి నుంచి సైబర్ నేరస్థులు రూ.53.54 లక్షలు స్వాహా చేశారు. సీఐ రామయ్య నాయుడు వివరాల మేరకు.. హేమంత కుమారి కోర్టు ఉద్యోగి పదవీ విరమణ పొందారు. భర్త కొద్ది కాలం కిందటే మృతి చెందాడు. పిల్లలు కూడా లేరు. ఒంటరిగా నివాసం ఉంటోంది. ఈమె పదవీ విరమణ అనంతరం రూ.45 లక్షలు బెనిఫిట్స్ వచ్చాయి. వీటన్నింటిని ఫిక్సడ్ డిపాజిట్ రూపంలో భద్రపరుచుకుంది. గత ఏడాది నవంబరులో ఓ అపరిచిత వ్యక్తి ఆమెకు కాల్ చేశారు. తాను ఎన్‌ఫోర్స్‌మెంటు ఎస్ఐనంటూ.. మీ మీద కేసులు ఉన్నాయి.. వారెంటు వచ్చిందంటూ బెదిరించారు. అరెస్టు చేయకుండా ఉండాలంటే పెద్దమొత్తంలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆమె రూ.45 లక్షలను ఆ అపరిచితుడు సూచించిన అకౌంటుకు ఆర్‌టీజీఎస్ ద్వారా బదిలీ చేసింది. ఆ తర్వాత మరోసారి ఫోన్ చేసి బెదిరించడంతో రూ.8.5 లక్షలను బదిలీ చేసింది. తర్వాత తాను మోసపోయానని గుర్తించి బుధవారం పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సంబంధిత నగదు బదిలీ చేసిన అకౌంట్లను పరిశీలిస్తే కలకత్తాకు చెందిన అకౌంట్లుగా గుర్తించారు.

హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మురళీకృష్ణ

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డీసీసీ అధ్యక్షుడు పి. మురళీకృష్ణ అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 143 బీసీ కులాల్లో ఏ ఒక్క కులానికి న్యాయం జరగలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు బీసీలకు అమలు చేయాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎప్పటి అమలు చేస్తారని ప్రశ్నించారు. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎస్‌సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కర్నూలు రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశమని కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కర్నూలు చౌరస్తా సమీపంలో ఉన్న ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. డ్రైవర్లు జాగ్రత్తగా విధులు నిర్వహించి సకాలంలో ప్రయాణికులను గమ్యస్థానాలను చేర్చాలన్నారు. శివరాత్రి సందర్భంగా ముందస్తుగా షెడ్యూల్ తయారు చేసుకోవాలని ఆయన ఆర్ఎంను సూచించారు. కర్నూలు ఆర్టీవో భరత్‌చౌహాన్, ఆర్ఎం శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, ఎంవీఐ రవీంద్రకుమార్ పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న కంటైనర్

• డ్రైవర్ మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

పాణ్యం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుగాలిమెట్ట గ్రామ సమీపంలోని కొత్తచెరువు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నంద్యాల వైపు నుంచి కర్నూలు వైపునకు వన్‌వేలో వెళ్తున్న టాటాఏసీని ఎదురుగా వస్తున్న కంటైనర్ అతి వేగంగా ఢీకొనడంతో బేతంచెర్ల మండలానికి చెందిన కుమ్మరి కేశాలు (53) అక్కడికక్కడే మృతి చెందారు, హైవేలో పని చేస్తున్న బీహార్‌కు చెందిన కార్మికుడు జితేంద్రకు తీవ్ర గాయాలు కావడంతో శాంతిరాం ఆసుపత్రికి తరలించినట్లు పాణ్యం పోలీసులు తెలిపారు. కంటైనర్ నుంచి ఎగిరిన టైరు పక్కన వెళ్తున్న కారుపై పడడంతో కారు దెబ్బతిన్నట్లు తెలిపారు. కారులోని ప్రయాణికులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. మృతుడు హైవేలో పని చేసే కార్మికులను వాహనంలో తరలించేవాడన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మృతి చెందిన డ్రైవర్ కేశాలు

బావిలో పడి యువకుడి మృతి

చాగలమర్రి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మల్లేవేముల బస్టాండు సమీపంలో నివాసం ఉంటున్న బాబు (33) అనే యువకుడు బుధవారం కూలూరు రహదారిలోని ఓ బావిలో పడి మృతి చెందాడు. బాబు అనే యువకుడు విద్యుత్‌శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో విద్యుత్ బిల్లులు వసూలు చేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పోలీసులకు సమాచారం అందడంతో ఏఎస్ఐ నబీసాహేబ్, పోలీసులు మృతదేహాన్ని గజ ఈతగాళ్లతో బయటకు తీశారు. బావి సమీపంలో వాహనం, పాద రక్షలు బాబువిగా గుర్తించారు. మృతదేహాన్ని ఆళ్లగడ్డ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని మృతుడి కుటుంబీకులు కోరారు.



బాబు (ఫైల్)

ఎస్సార్బీసీలో పడి నంద్యాల వాసి..

బనగానపల్లె, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎస్సార్బీసీ కాల్వలో పడి నంద్యాలకు చెందిన షేక్ జాకీర్ బాషా(53) మృతి చెందినట్లు బనగానపల్లె ఎస్ఐ దుగ్గిరెడ్డి బుధవారం తెలిపారు. నంద్యాల పట్టణానికి చెందిన షేక్ జాకీర్‌బాషా సంజీవనగర్ గేటు సమీపంలో జ్యూస్ దుకాణం పెట్టుకొని వ్యాపారం జీవనం సాగిస్తున్నాడు. నంద్యాల నుంచి పాణ్యం గ్రామానికి పండ్లు కొనడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పాణ్యం సమీపంలోని ఎస్సార్బీసీ పడి గల్లంతయ్యాడు. బనగానపల్లె పట్టణ శివారులోని బనగానపల్లె - కోవెలకుంట్ల రహదారిలోని ఎస్సార్బీసీ కాల్వ వద్ద శవమై తేలాడు. గురువారం ఉదయం ఎస్సార్బీసీలో కొట్టుకుపోతుండగా జాకీర్ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.



జాకీర్ బాషా (ఫైల్)

రేషన్ బియ్యం పట్టివేత

రుద్రవరం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రుద్రవరంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయని సమాచారం అందడంతో బుధవారం దాడి చేసినట్లు ఎస్ఐ వర ప్రసాద్ తెలిపారు. ఈ దాడిలో 15.2 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. ముత్యాల హుసేనీ, హుసేన్‌వలి అనే వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

కేజీబీవీలో విద్యార్థులకు అస్వస్థత



అస్వస్థతకు గురైన విద్యార్థులు



విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్లు

• రాత్రికి రాత్రే నంద్యాలకు తరలింపు

బండిఆత్మకూరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కస్తూర్బా బాలికల పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. మంగళవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో నక్షత్ర, మహాలక్ష్మి, శ్రీచంద్రిక అనే ఆరో తరగతి విద్యార్థులు వాంతులు, కాళ్ళు చేతులు లాగటంతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రాథమిక వైద్య సేవలు అందించి అక్కడి సిబ్బంది నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ఈ ఘటనకు ఒక రోజు ముందు పాఠశాలలోని మరో ఐదుగురు విద్యార్థులు ఇవే లక్షణాలతో బాధపడుతుండగా డాక్టర్లు ఆల్బెండోజల్ గుళికలు వేయలేదు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల అస్వస్థతకు విద్యార్థులు తీసుకున్న ఆహారం కారణమా? లేక ఒక రోజు ముందు వేసిన ఆల్బెండోజల్ గుళికలు కారణమా? తెలియాల్సి ఉంది.

● విద్యార్థుల అస్వస్థతకు కారణం ఆల్బెండజోల్ గుళికలు కాదని డాక్టర్లు భావన, సవిత అన్నారు. గుళికలు వేసిన 24 గంటల అనంతరం ఈ ఘటన చోటుచేసుకున్నదన్నారు. విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, ఆందోళన అవసరం లేదని అన్నారు.

20న జడ్పీ స్థాయి సంఘాల సమావేశాలు

కర్నూలు, న్యూసిటీ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు ఈ నెల 20న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ జి. నాసరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్‌లోని మినీ సమావేశభవనంలో ఏడు స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారని ఆయన తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి 11.30 గంటల వరకు 2వ స్థాయి సంఘం, 11.30 నుండి 12.00 గంటల వరకు 3వ స్థాయి సంఘం, 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు 6వ స్థాయి సంఘం, మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల వరకు 4వస్థాయి సంఘం, 3.00 గంటల నుంచి 4.00 వరకు 5వ స్థాయి సంఘం, 4.00 నుంచి 6.00 వరకు 1, 7వ స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించనున్నట్లు సీఈఓ పేర్కొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 'నారాయణ' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో నారాయణ కళాశాల డీజీఎం గోవర్ధన్ రెడ్డి

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జేఈఈ-మెయిన్స్ మొదటి విడత పరీక్ష ఫలితాల్లో నారాయణ కళాశాల విద్యార్థులు విజయభేరి సృష్టించారని కళాశాల డీజీఎం గోవర్ధన్ రెడ్డి బుధవారం తెలిపారు. టి. మిధున్ సాయికుమార్ 99.91 పర్సంటైల్, కే. జీవన్ కుమార్ 99.85, కే.చరణ్ కుమార్ 99.84, ఎన్.శివ ధనుష్ 99.48, కే.సాయి శృతి 99.43, ఎండీ ఖాజా పయాజ్ అహ్మద్ 99.43, కే.సాయి భాస్కర్ 99.21, డి.ధరణి 99.09, ఎన్. హర్షిత 98.87 పర్సం టేజీ సాధించారని తెలిపారు. పలువురు 90 శాతానికి పైగా సాధించారని తెలిపారు. డీన్‌లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ సారిక, విజయమోహన్, సుజాత ఉన్నారు.

'న్యూక్లియస్' విద్యార్థులు



విద్యార్థులతో కళాశాల డైరెక్టర్లు

నంద్యాల ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): నంద్యాల న్యూక్లియస్ కళాశా ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ మురళీధర్‌రెడ్డి తెలిపారు. కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ మురళీధరరెడ్డి, డైరక్టర్ వాసుదేవరెడ్డి, సలహాదారు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన అనీషాతబస్సుమ్ 99.37. లిఖిత్ 96.00. సాయికిరణ్‌రెడ్డి 94.00, కార్తీక 93.52, స్నేహలతారెడ్డి 93.31, మనోజ్ కుమార్ 92.69, పద్మమీనాక్షి 91.61 పర్సంటేజీ సాధించినట్లు వివరించారు.

మహానందీశ్వరుడికి రూ.కోటి ఆదాయం



టెండర్లను పరిశీలిస్తున్న ఈవో శ్రీనివాస రెడ్డి

మహానంది, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో భక్తుల ఏర్పాట్లలో భాగంగా నిర్వహించిన వివిధ బహిరంగ వేలాల ద్వారా దేవస్థానానికి రూ.1 కోటి 33 వేల ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేవస్థానం పరిధిలోని పోచా విశ్రాంతి భవనంలో బుధవారం జరిపిన వేలాల్లో టెండర్‌దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీల్ టెండర్ ప్రక్రియ ద్వారా అధిక మొత్తం దాఖలు చేసిన టెండర్‌దారులకు భక్తులకు సౌకర్యాల ఏర్పాటుకు ఏడాది పాటు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. ఇందులో భక్తులకు పూజా సామగ్రి విక్రయించే హక్కుకు మహానందికి చెందిన పి. మురళీకృష్ణ రూ.60 లక్షల వందకు, నవగ్రహ మంటపం వద్ద దీపాలు వెలిగించే హక్కును మహానందికి చెందిన నాగరాజు రూ.43 లక్షలకు, భక్తుల సామాన్లు భద్ర పరిచే హక్కును నంద్యాలకు చెందిన నాగేంద్ర రూ.21 లక్షల 96 వేలకు, తలనీలాలు పోగుచేసుకునే హక్కును హిందూపురానికి చెందిన రూ.7 లక్షల 80 వేలకు దక్కించుకున్నట్లు చెప్పారు. అలాగే దేవస్థానానికి చెందిన పాత జనరేటర్‌ను రూ.41 వేల 500కు నంద్యాలకు చెందిన వ్యాపారి బహిరంగ వేలం ద్వారా దక్కించుకున్నట్లు ఈవో చెప్పారు. మిగతా వాటికి దేవస్థానంకు అనుకున్నంత ఆదాయం రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఈవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓ ఎర్రమల్ల మధు, పర్యవేక్షకుడు శశిధర్‌రెడ్డి, సిబ్బంది నీలకంఠరాజు, మల్లికార్జునయ్య, నాగమల్లయ్య పాల్గొన్నారు.

మోచేతి ధమనులతో గుండె ఆపరేషన్

• కర్నూలు జీజీహెచ్‌లో మొట్ట మొదటిసారి





చికిత్స చేయించుకున్న రోగి, ఇన్‌సెట్‌లో డా.ప్రభాకర్ రెడ్డి

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గుండె ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విభాగంలో మొట్టమొదటిసారిగా ధమనులతో బైపాస్ సర్జరీని సిటీసర్జన్ డా.సి. ప్రభాకర్ రెడ్డి విజయవంతంగా నిర్వహించారు. ఐదు రోజులు క్రితం నగరానికి చెందిన ఆటోడ్రైవర్ రవి 120 కేజీలతో ఒబెసిటీతో బాధపడుతూ గుండె రక్తనాళాలు బ్లాక్ అయి సిటీ సర్జరీ విభాగానికి వచ్చారు. సర్జన్ డా.సి. ప్రభాకర్ రెడ్డి బుధవారం రోగికి ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఆపరేషన్ చేశారు.

ఎన్‌సీడీ 3.0 సర్వే త్వరగా పూర్తి చేయండి

• జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ శైలేష్ కుమార్

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌సీడీ 3.0 సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్‌సీడీ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. శైలేష్ కుమార్ అన్నారు. బుధవారం కర్నూలు మెడికల్ కాలేజీ మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌లో కర్నూలు డివిజన్ పీహెచ్‌సీ, అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యాధికారులకు ఎన్‌సీడీ 3.0 స్క్రీనింగ్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన వారందరికీ గ్రామీణ ప్రాంతాల్లో ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌వో, ఏఎన్ఎం, ఆశా, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో స్టాఫ్ నర్సు, ఏఎన్ఎం, ఆశాలు కలిపిన బృందం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. వారంలో ఐదు రోజులు (సోమవారం నుంచి శుక్రవారం) నోటి, రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్లు, బీపీ, షుగర్, పరీక్షలు చేస్తారన్నారు. శిక్షణలో డెమో శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ పద్మావతి, ఫ్లోరాసిస్ కన్సల్టెంట్ సుధాకర్, ప్రాజెక్టనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

అద్దె వాహనాలకు అనుమతి

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం కింద డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్, ఆర్‌బీఎస్‌కేలకు రెండు వాహనాలను అద్దెకు తీసుకోవడానికి నేషనల్ హెల్త్ మిషన్ మంగళగిరి నుంచి అనుమతుతి జారీ అయిన ట్లు డీఎంహెచ్‌వో డా.పి. శాంతికళ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 16వ తేదీలోపు డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్‌బీఎస్‌కే లేదా సర్వీసు ఇంజనీర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సెల్ నెంబర్లు 9966786760, 9030900884 ను సంప్రదించాలన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగలు పరారీ

మహానంది, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మహానంది పరిసరాల్లో ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలు పోలీసుల కళ్ళుగప్పి పరారయ్యారు. నంద్యాల వన్‌టౌన్ పరిసరాల్లో కనిపించిన ఈ దొంగలను పోలీసులు సీసీ కెమెరాల ద్వారా మంగళవారం రాత్రి గుర్తించినట్లు సమా చారం. వీరు మహానంది వైపు మోటర్‌బైక్‌పై వెళ్లినట్లు గుర్తించారు. దాదాపు 20 మంది స్పెషల్ పార్టీ పోలీసుల బృందం అర్ధరాత్రి మహానందికి చేరుకొని ప్రైవేట్ లాడ్జీలతో పాటు దేవస్థానం వసతి గృహాలు, టూరిజం వసతి గదుల్లో సోదాలు నిర్వహించినా దొంగల ఆచూకీ కన్పించలేదు. క్షేత్ర ప్రధాన రాతి నంది సర్కిల్ నుంచి అయ్యన్న నగర్ సమీపంలోని శాలివాహన సత్రం వైపు వెళ్లి, చీకట్లో దారి లేక పోవడంతో బైక్‌ను అక్కడే వదిలి పంట పొలాల వైపు దొంగలు పరారయ్యారు. బుధవారం ఉదయం డ్రోన్ కెమెరా ద్వారా పారిపోయిన దొంగల కోసం ప్రయత్నించినా ఆచూకీ లభించలేదు.

విజిలెన్స్ తనిఖీలు

కర్నూలు క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పార్కు రోడ్డులోని షరాఫ్ బేకరిలో విజిలెన్స్ అధికా రులు తనిఖీలు చేశారు. బేకరిలో ఉన్న ఉస్మానియా బిస్కెట్లు, మసాలా వేరుశనగ పప్పును సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఆహార భద్రతా నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో సుమారు రూ.20వేల జరిమానా విధించారు. గృహ వినియోగ సిలిండర్లు వాడుతున్నట్లు గుర్తించి మూడు సిలిండర్లు సీజ్ చేశారు. వీటిని పౌరస రఫరాల శాఖ అధికారులకు అప్పగించారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



ఐవీ సుబ్బారావును సన్మానిస్తున్న నాయకులు

• ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): వర్కింగ్ జర్నలిస్టులందరికీ పక్కా ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీయూ భవన్‌లో, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈఎన్ రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశానికి ఐవీ సుబ్బారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల పథకం కింద 60:40 శాతం ఇళ్ల స్థలాల కొనుగోలు నిధులు ఇస్తామని చెప్పినా ఒక్క ఎకరం భూమి కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక, ఇటీవల దీనిపై ఒక కమిటీ వేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల నాటికి ప్రభుత్వం తమ డిమాండ్లను మంజూరు చేయకపోతే ఆందోళన కార్యాచరణ తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ సభ్యులు, కే. నాగరాజు, గోరంట్ల కొండప్ప, జిల్లా ఏపీయూడబ్ల్యూజే గౌరవ సలహాదారులు సుబ్బయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈఎన్ రాజు, శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, సీనియర్ జర్నలిస్టు హరికిషన్ తదితరులు మాట్లాడారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షునిగా రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికైన ఐవీ సుబ్బారావును జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు. అలాగే రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికైన దేవేంద్ర, భీమన్న, మధులను సన్మానించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అంజి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు శివ, స్వరూప్, నూర్, గిరి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ అధ్యక్షులు శ్రీనివాసులు, పరమేష్, జయరాజ్, సాలు రంగడు పాల్గొన్నారు.

• ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కన్వీనర్‌గా హరికిషన్ : ఈ కార్యక్రమంలో జిల్లా ఎల క్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ అడహక్ కమిటీ కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు హరికిషన్‌ను రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు ప్రకటించారు. సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు మధు, సుంకన్న, శివలను ఎన్నుకున్నారు.

• దివంగత సురేంద్రబాబు (చిన్న)కు నివాళి : ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందిన ఏబీఎన్ స్టాఫ్ కెమెరామెన్ జె. సురేంద్రబాబు (చిన్న), విశాలాంధ్ర రిపోర్టర్ హనుమంతన్నలకు నివాళి ప్రకటించారు. సురేంద్రబాబు కుటుంబసభ్యులను కలిసి ఐవీ సుబ్బారావు కలిసి పరామర్శించారు.

అట్టహాసంగా గ్రామీణ క్రీడలు ప్రారంభం

కోడుమూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చౌడేశ్వరీదేవి తిరుణాల సందర్భంగా బుధవారం అట్టహాసంగా గ్రామీణ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా కోట్ల సర్కిల్లో స్లోసైకిల్ రేస్ పందెలను కోట్ల రిబ్బన్‌ను కట్ చేయగా సీఐ తబ్రేజ్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ పోటీలల్లో 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థానంలో గూడూరు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన సురేంద్ర, రెండో స్థానంలో చనుగొండ్లకు చెందిన మనోజ్, మూడో స్థానం కోడుమూరుకు చెందిన జాన్‌మోస్ అనే విద్యార్థులు నిలిచారు. మొదటి బహుమతిగా కొత్త సైకిల్, రెండో బహుమతిగా రూ.3,016, మూడో బహుమతిగా రూ.2,016 నగదును బహుమతి దాతలు గోట్ల విజయ్, వైష్ణవి పేయింట్స్ అధినేత, బిందె రాము విజేతలకు అందజేయనున్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఇస్కాన్ సేవా సమితి మద్దిలేటి బహుమతులను అందజేయనున్నారు.

చదరంగం పోటీల విజేతలు వీరే : స్థానిక శ్రీదీక్ష ఇంగ్లీషు మీడియం స్కూల్లో చేపట్టిన చదరంగం పోటీలను ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు ప్రారంభించారు. జూనియర్ విభాగంలో కోడుమూరు జడ్పీ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి పి.హర్షవర్ధన్ ప్రథమ స్థానంలో నిలి చారు. క్రీసెంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థి పి.భరత్ తృతీయ స్థానంలో నిలిచారు. సీనియర్ విభాగంలో కోడుమూరుకు చెందిన టిప్పు సుల్తాన్ ప్రథమ స్థానంలో, తృతీయ స్థానంలో కోడుమూరుకు చెందిన ఆదాం నిలిచారు. విజేతలకు దాత సీఐ శ్యామారావు మొదటి బహుమతిగా రూ.2,016, రెండో బహుమతిగా రూ.1016 నగదను అందజేయను న్నారు. కార్యక్రమంలో ఆటల పోటీల స్టీరింగ్ కమిటీ సభ్యులు లాయర్ ప్రభాకర్, నాగేశ్వరరావు, బలరాం, లక్ష్మయ్యశెట్టి, రమేష్‌శెట్టి, క్రిష్ణయ్య పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం: చౌడేశ్వరీదేవి జాతర సందర్భంగా స్థానిక సంత మార్కెట్లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటల పోటీల స్టీరింగ్ కమిటీ పోలీసుల మధ్య ఫ్రెండ్లీ కబడ్డీ పోటిని నిర్వహించారు. ఈ పోటీల్లో సీఐ తబ్రేజ్, ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు పోలీసు సిబ్బంది ఒక జట్టుగా ఏర్పడ్డారు. మరో వైపు ఆటల పోటీల స్టీరింగ్ కమిటీ సభ్యులు క్రిష్ణయ్య, లాయర్ ప్రభాకర్, నాగేశ్వరరావు, బలరాం మరి కొంతమంది కబడ్డీ జట్టుగా ఏర్పడి ఆటను ప్రదర్శించారు. మూడు పాయింట్ల తేడాతో పోలీసుల జట్టు విజయం సాధించారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులతో ఎమ్మెల్యే గౌరు చరిత

కల్లూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. గత నెల 9న విజయవాడలో జరిగిన పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. బుధవారం గౌరు నివాసంలో అభ్యర్థులు కరాటే మాస్టర్ గౌస్‌బాషా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. గౌరు చరిత మాట్లాడుతూ కరాటేతో శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.రామాంజనేయులు, పాణ్యం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.ఫిరోజ్, దొడ్డిపాడు బాషా పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

ఓర్వకల్లు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రతి కూలీ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. బుధవారం మండలంలోని నన్నూరు, పూడిచెర్ల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి, కూలీలకు పలు సూచనలిచ్చారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 22 గ్రామ పంచాయతీల్లో ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ఏపీవో కుమారసాయినాథ్ పాల్గొన్నారు.

ఏపీజీబీని కడపలోనే కొనసాగించాలి



మాట్లాడుతున్న అంజిబాబు

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు డిమాండ్ చేశారు. బుధవారం కేకే భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని బ్యాంకుల కస్టమర్ల కంటే ఏపీజీబీకే ఎక్కువ మంది కస్టమర్లు ఉన్నారన్నారు. కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించే విధంగా ఈనెల 14న నగరంలోని భాగ్యనగర్ ప్రాంతీయ కార్యాలయం వద్ద ఆందోళన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షుడు ఈరన్న, జిల్లా కార్యదర్శులు ఉమాదేవి, విజయ్, ప్రభాకర్, జే.నాగేశ్వరరావు, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఆర్‌యూలో స్కాలర్స్ నిరసన

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివర్సిటీలో వివిధ కోర్సుల్లోని స్కాలర్స్ తమకు డాక్టరేట్స్ ఇవ్వాలని కోరారు. బుధవారం క్యాంపస్‌లోని ఎంబీఏ విభాగం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ప్రొఫెసర్‌ను నిలదీశారు. 2017-18లో కోర్సు పూర్తి చేసిన తమకు ఎందుకు ఎందుకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని వాగ్వాదానికి దిగారు. విద్యార్థులను సముదాయించి డాక్టర్స్ జారీ చేసే విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

14 షాపులు సీజ్

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): చౌడేశ్వరీదేవి ఆలయానికి చెందిన 14 షాపులను దేవదాయ శాఖ అసిస్టెంట్ సుధాకార్ రెడ్డి సీజ్ చేశారు. బుధవారం కల్లూరు గ్రామంలో ఆలయానికి చెందిన షాపుల్లో పాగా వేసిన అక్రమణ దారులను రెవెన్యూ అధికారులు, పోలీసులు ఖాళీ చేయించారు. సీలు వేసి రూ ములను దేవాలయ కార్యనిర్వహణాధికారి స్వాధీనం చేసుకున్నారు.

ఎల్లమ్మ సన్నిధిలో కోడుమూరు ఎమ్మెల్యే



వెంకాయపల్లె ఎల్లమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే దస్తగిరి

కర్నూలు రూరల్ ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలం వెంకాయపల్లె గ్రామంలో వెలసిన ఎల్లమ్మ అమ్మవారిని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి దర్శించుకున్నారు. బుధవారం బారతాల పున్నమి సందర్భంగా వెంకాయపల్లె ఎల్లమ్మ ఆలయ అధికారి ఆహ్వా నం మేరకు ఎమ్మెల్యే వెళ్లారు. ఆలయ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డు తీసుకోండి: ఏడీఏ

కోడుమూరు రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతులంతా 11 అంకెల విశిష్ట గుర్తింపు కార్డు తీసుకోవాలని ఏడీఏ సాలురెడ్డి తెలిపారు. అమడగుంట్ల, ఎర్రదొడ్డి, అనుగొండ గ్రామాల్లో బుధవారం వ్యవసాయాధికారి రవిప్రకాష్ అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాదమ్మ పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బందికి స్థానాలు కేటాయింపు

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 25 మంది జూనియర్ అసిస్టెంట్లు, గ్రేడ్-1 వీఆర్వోలకు పదోన్నతుల్లో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ బుధవారం వీరికి నూతన స్థానాలు కేటాయించారు. సందీప్ నాయక్, కర్నూలు అర్బన్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, కల్లూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగా జయసింహ మౌళి, వెల్దుర్తి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా మంజుల, కర్నూలు రూరల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగా సురేష్ కుమార్, మద్దికెర రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగా రాందాసు, తరుణ్ సి.బెళగల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగా మిగతావారు సీనియర్ అసిస్టెంట్లుగా నియమితులయ్యారు.

అమరావతిని ఫ్రీజోన్‌గా ప్రకటించాలి: ఏఐవైఎఫ్



మాట్లాడుతున్న శ్రీనివాసులు

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): అమరావతిని ఫ్రీజోన్‌గా ప్రకటించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం సీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 9 వరకు శ్రీకాకుళంలో జరిగిన 22వ రాష్ట్ర మహాసభలను విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ఈ సభల్లో రాష్ట్రవ్యాప్తంగా యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి అనేక తీర్మానాలు చేశామని ఆయన వివరించారు. డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిసంవత్సరం ఏపీపీఎస్సీ క్యాలెండర్ విడుదల చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి షాపిర్ బాషా, నగర అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి బీసన్న, చంటి, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాల పరిశీలన

కల్లూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నటేకూరు, పెద్దటేకూరు, ఉలిందకొండ గ్రామాల్లోని చెత్త సంపద కేంద్రాలను డీపీవో జి.భాస్కర్ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అధికారులు అలసత్వం వీడి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పకుండా శుభ్రం చేయాలని పైప్‌లైన్ లీకేజీలను గుర్తించాలన్నారు.

● మండలంలో ఉపాధి హామీ పనులపై ఎంపీడీఓ జి.నాగేశాచలరెడ్డి సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపీఓ మద్దీశ్వరమ్మ పాల్గొన్నారు.

దేశ పురోగతికి అంబేడ్కర్ ఆశయాలే స్ఫూర్తి

సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): దేశ పురోగతికి అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తి అని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నగరంలోని శంకరాస్ డిగ్రీ కళాశాల్లో, సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో 'అంబేద్కర్ ఆశయం - బహుజన భారతం' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమాజ్‌వాది పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ సిద్దపు పాండురంగ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వైద్యరాజు, సమాజ్‌వాది పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు పెరుగు శివకృష్ణయాదవ్, రాష్ట్ర యువజన నాయకుడు కల్యాణ్‌కుమార్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ ఫరీదాబీ, యాదవ చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కంది వరుణ్ కుమార్ యాదవ్, నాయకులు సింధు నాగేశ్వరరావు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశం పురోగతి సాధించిందంటే అందుకు అంబేద్కర్ సూచించిన అంశాలే కారణమని చెప్పారు. బహుజన, దళిత సంఘాల నాయకులు, ఫాసిజాన్ని వ్యతిరేకిస్తున్న పార్టీలు ఐకమత్యంగా ఉండాలని అన్నారు.



మాట్లాడుతున్న పాశం వెంకటేశ్వర్లు

సురేంద్రబాబుకు నివాళి



సురేంద్రబాబుకు నివాళి అర్పిస్తున్న కుటుంబసభ్యులు, పాస్టర్లు

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కెమెరామెన్ జగ్గుల సురేంద్రబాబు అకాల మృతి తీరనిలోటని ఆయన కుటుంబ సభ్యులు, పాస్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కర్నూలు రూరల్ మండలంలోని సురేంద్రబాబు స్వగ్రామం దిన్నెదే వరపాడులో జ్ఞాపకాల కూడికల్లో భాగంగా సురేంద్రబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. సురేంద్రబాబు మాతృమూర్తి రామేశ్వరి, భార్య నాగేశ్వరి, అడ్డాకుల దేవదాస్, టీచర్ దేవన్న, మీసాల సుమలత, పాస్టర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకంలో పని చేస్తున్న వైద్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని ఏపీ వైద్యమిత్ర కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కోరారు. బుధవారం ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

హెల్త్ కేర్ బయో మెడికల్ పరికరాలపై శిక్షణ



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాలులో బయో మెడికల్ వైద్యపరికరాలపై నర్సింగ్ సిబ్బందికి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలోని పలు ఎమర్జెన్సీ విభాగాల్లో ఉండే బయోమెడికల్ పరికరాలు ప్రతిరోజు శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని నర్సింగ్ సిబ్బందిని ఆదేశించారు. సీఎస్ఆర్ఎంవో డా.బి. వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, బయో మెడికల్ ఇంజనీర్ ఉమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టీజీ అభినందన



విద్యార్థులను, డైరెక్టర్ ఉమామహేశ్వరప్పను అభినందిస్తున్న టీజీ

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12: (ఆంధ్రజ్యోతి): చిన్నటేకూరు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐటీ మెడికల్ అకాడమి విద్యార్థులు జేఈఈ-మెయిన్స్ పరీక్షలో అత్యధిక పర్సంటైల్ సాధించినందుకు రాజ్యసభ సభ్యుడు మాజీ టీజీ వెంకటేశ్ బుధవారం అభినందించారు. ఏ.నవీన్ 97.84 పర్సంటైల్, నవదీప్ 94.3, కార్తిక్ రెడ్డి 93.95, వై.రాజు 93.84, మధుసూదన్ 90.15 పర్సంటైల్స్ సాధించారు. టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను, డైరెక్టర్ ఉమామహేశ్వరప్ప టీజీ అభినందించారు.

డిగ్రీ సెమిస్టర్‌కు అనుమతించాలి

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): హాజరుతో సంబంధం లేకుండా డిగ్రీ సెమిస్టర్ పరీక్షలకు విద్యార్థులను అనుమతించాలని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం క్లస్టర్ యూనివర్సిటీలో ఉపకులపతి డీవీఆర్ సాయిగోపాల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు జయకృష్ణ, అనంద్, చందు, జతిన్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పోక్సో కోర్టు పీపీ

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): కర్నూలు పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీబీ శ్రీనివాసులు (వాసు) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఈ పదవీలో మూడేళ్లు కొనసాగుతారు. జిల్లాలో పిల్లలు, మహిళలపై జరిగే నేరాలపై దాఖలైన కేసుల్లో ఈయన ప్రాసిక్యూషన్ తరఫున వాదిస్తారు. ఈయన నియామకంపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకంలో సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఏపీ జేఏసీ అమరావతి జిల్లా మహిళా విభాగం ఎన్నిక

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం రెవెన్యూ భవన్‌లో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర మహిళ విభాగం చైర్ పర్సన్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ, విజయలక్ష్మి, జిల్లా చైర్మన్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజు ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. చైర్‌పర్సన్ లక్ష్మీ మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారానికి నూతనంగా మహిళా విభాగం జిల్లా డివిజన్ కమిటీల ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా చైర్‌పర్సన్‌గా సైరాబాను, అసోసియేట్ చైర్‌పర్సన్‌గా మల్లేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శిగా పద్మావతి, కోచైర్మన్‌గా శివపార్వతి, జిల్లా కోశాధికారిగా కార్తికలక్ష్మిలు ఎన్నికయ్యారు.

జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర రగ్బీ జట్టు

కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో ఈనెల 15న జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలుర అండర్-15 రగ్బీ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టు పాల్గొని క్రీడాకారులను ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ప్రకటించారు. బుధవారం బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

● **బాలుర జట్టు:** రామ్‌చరణ్, మధు, నాగ సుజీత్, వరుణ్, ఫిరోజ్, సుబ్రహ్మణ్యం, సత్యదేవ్, మనోహర్, ఓబులేసు, కోచ్‌గా సుమంత్, మేనేజర్‌గా బాలాజీ వ్యవహరిస్తున్నారు.

కామన్ పీజీ సెట్‌ను రద్దు చేయాలి

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): కామన్ పీజీ సెట్‌ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ వర్సిటీ కార్యదర్శి రామక్రిష్ణ డిమాండ్ చేశారు. బుధవారం వర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామన్ పీజీ ద్వారా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పీజీ ప్రవేశాలు పూర్తిగా తగ్గిపోయాయని, కొన్ని వర్సిటీల్లో కొన్ని విభాగాలను కూడా మూసి వేశారన్నారు. పీహెచ్‌డీల ప్రవేశ పరీక్షను కూడా వర్సిటీలకే అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మౌలాలీ, సాగర్‌యాదవ్, రాజు, గణేష్, రాజేష్ పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవికి పట్టు వస్త్రాల సమర్పణ

కోడుమూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలో చౌడేశ్వరీదేవి జాతర పురస్కరించుకొని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి బుధవారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సర్పంచు భాగ్యరత్న ఆధ్వర్యంలో పంచాయతీ బోర్డు కార్యాలయం నుంచి పట్టణ వీధులగుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకొన్నారు. ఊరేగింపులో టౌన్‌మోడల్ స్కూల్ విద్యార్థినులు వివిధ రూపాల్లో అమ్మవారి వేషధారణతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఆలయానికి చేరుకున్న కోట్లను ఆట గార దేవాంగ దైవాచార సంఘం సభ్యులు సన్మానించారు. అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను సమ ర్పించి, పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు సీబీ లత, టీడీపీ నాయకులు కోట్ల కవితమ్మ, మధుసూదన్ రెడ్డి, హేమాద్రిరెడ్డి, విష్ణువర్ధనరెడ్డి, ఎద్దుల మహేశ్వర రెడ్డి, సత్యరెడ్డి, తిమ్మారెడ్డి, ఆంధ్రయ్య పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

సి.బెళగల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలకల్లు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రొమ్ము కాన్సర్‌పై నోడల్ అఫీసర్ రఘు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు అధిక శాతం రొమ్ము, నోటి, క్యాన్స ర్లతో బాధపడుతున్నారన్నారు. సకాలంలో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని అదుపు చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి హరిచంద్రుడు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ దరఖాస్తులకు గడుపు పెంపు

సి.బెళగల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ దరఖాస్తులకు గడువు పెంచినట్లు ఎంపీ డీవో రాణెమ్మ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రుణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 15 తేదీ వరకు గడువు పెంచిందన్నారు. బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

సి.బెళగల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ సూచించారు. ఏవో మాట్లాడుతూ భూసార పరీక్షల కోసం రైతు భరోసా కేంద్రాల్లో ఎంపీఈవోలను రైతులు సంప్రదించాలన్నారు. ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతు పనుల్లో భాగంగా నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు టౌన్ డివిజన్ ఈఈ టి.శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కల్లూరు ఇండస్ట్రీయల్ ఎస్టేట్, బీ.క్యాంపు సెక్షన్ల పరిధిలోని ఆయా కాలనీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ కోత ఉంటుందన్నారు. ముజఫర్‌నగర్, ఉమా మహేశ్వరనగర్, గాయత్రి ఏస్టేట్, సి.క్యాంపు, టీడీ వర్కర్స్ కాలనీ, బృందావన్‌నగర్, ఆరోరానగర్, నందికొట్కూరు రోడ్, మారుతీ మోగా సిటీ, అరుంధతి నగర్ ప్రాంత ప్రజలు ఈ అసౌకర్యాన్ని గుర్తించి అధికారులకు సహకరించాలని కోరారు.

సమగ్ర చట్టం చేయాలి: రైతు సంఘం

కల్లూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): కౌలు రైతులకు సమగ్రచట్టం చేయాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కల్లూరు తహసీల్దారు కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శీనివాసరావు మాట్లాడుతూ కౌలు రైతులకు పంటరుణాలు, పెట్టుబడిసాయం, పంటల బీమా ఇవ్వాలన్నారు. అదేవిధంగా దేవదాయ, వక్ఫ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వ పథకాలు అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో భీముడు, గురుప్రసాద్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కోడుమూరు రూరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని ఎంపీడీవో రాముడు అధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా లద్దగిరి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా సలీమ్, ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్, కోశాధికారిగా హరీష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా నాగజ్యోతిలను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గ్రేడ్ 1 కార్యదర్శి అజయ్ భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా అంజన్ కుమార్, శంకరమ్మ, వెంకటేశ్, నాగార్జున, మురళీధర్, శరణ్‌కుమార్ జాయింట్ సెక్రెటరీలుగా మల్లి ఖార్జున, స్వామి, స్వప్నకుమారి లక్ష్మీదేవిలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎంపీడీవో అభినందించారు.

రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

గూడూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని చనుగొండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. బుధవారం గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వేపై తహసీల్దార్ రామాంజనేయులు సమీక్ష నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ చనుగొండ్ల గ్రామంలో రీసర్వేకు సంబంధించి బౌండరీల ఏర్పాటు కార్యక్రమం పూర్తయిందని, ఈ నెల 21 నుంచి రీసర్వే జరుగుతుందని అన్నారు. రీసర్వేకు మూడు టీములను ఏర్పాటు చేశామన్నారు. సూపర్‌వైజర్లుగా మండల సర్వేయర్‌తో పాటు రీసర్వే డీటీ ఉంటారన్నారు. చనుగొండ్లలో 7,265. 14 ఎకరాల భూములు రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రీసర్వే డీటీ లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ భవన్‌లో మార్చి 4, 5 తేదీల్లో జరిగే ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మహేష్ పిలుపు నిచ్చారు. బుధవారం బీ.క్యాంపులోని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను కాపాడుకుందాము.. రాష్ట్రాన్ని రక్షించుకుందాము అనే అంశంపై కర్నూలు వేదికగా రెండు రోజుల పాటు సదస్సులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు, రవి, బాబు, రమేష్, జగదీష్ పాల్గొన్నారు.

మాలల యుద్ధ గర్జనను జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): నగరంలో ఈనెల 23న జరిగే మాలల యుద్ధ గర్జనను జయప్రదం చేయాలని మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యాట ఓబులేసు పిలుపునిచ్చారు. బుధవా రం స్థానిక ఎస్సీ రెసిడెన్సీలో గౌరవ అధ్యక్షుడు మాధవ స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. మా పోరాటం మాదిగలకు వ్యతిరేకం కాదు కేవలం ప్రభుత్వానికి వ్యతిరేక మన్నారు. దేశంలో ఎస్సీ ఉపకులాలు ఎన్నో ఉన్న కూడా తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే వర్గీకరణ చేయాలని ప్రభుత్వాలు ఆలోచించడం సరికాదన్నారు. ఎస్టీబీసీ కళాశాల మైదానంలో జరిగే గర్జనకు పెద్ద ఎత్తున మాలలు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారుడు గోన నాగరాజు, జ్యోతి, మల్లెల వెంకటరావు, కే.మాధవ స్వామి, మాదాసు నాగరాజు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు విద్యావంతులు



సూర్య తండాలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

- తుగ్గలి మండలం సూర్య తండాలో 50మంది హాజరు..
- పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వినతి

తుగ్గలి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూర్య తండాలో వెయ్యి మంది వరకు జీవిస్తున్నారు. అయితే గ్రామంలోని ఉన్నత విద్య అభ్యసించిన నిరుద్యోగులు దాదాపు 50మంది వరకు నిరుద్యోగులు ఉపాధి పనులు చేస్తున్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూసి విఫలమవడంతో ఇక ఉపాధి పనులకు వెళుతున్నట్లు తెలిపారు. డిగ్రీ, పీజీలు, టీటీసీ కూడా చదివినట్లు చదువులు నిరుద్యోగులు తెలిపారు.

డిగ్రీ, బీఈడీ, టీటీసీ ఉన్నత చదువులు చదివిన వారు సైతం ఉపాధి పనులకు వెళుతున్నారు. నోటిఫికేషన్లు లేకపోవడంతో కుటుంబానికి భారం కాకూడదని పని చేస్తున్నామంటున్నారు.

ఈ ప్రాంతంలో పరిశ్రమలు లేకపోవడంతో దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయలేక ఇక్కడే పనిచేస్తున్నట్లు వారు అంటున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

డీఎస్సీ కోసం చూస్తున్నా



నేను డిగ్రీ, టీటీసీ పూర్తి చేసి టెట్‌లో ఉత్తీర్ణత కూడా సాధించాను. డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నా. కుటుంబ పోషణ భారమవుతుండటంతో భర్తతో పాటు ఉపాధి పనులకు వస్తున్నా. ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు ఇస్తే బాగుంటుంది. **- మంగమ్మ, సూర్యతండా.**

ఉద్యోగంపై ఆశలు వదులుకున్నా



డిగ్రీ వరకు చదివాను. ఐదేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూసినా నోటిఫికేషన్లు రాలేదు. దీంతో నిరాశ చెంది ఉపాధి పనులు చేస్తే జీవిస్తున్నా. **- రవీంద్ర నాయక్, సూర్యతండా.**

వైభవంగా మద్దమ్మ జాతర

మద్దికెర, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మద్దికెర గ్రామ దేవత మద్దమ్మవ్వ జాతర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం మూలవిరాట్ మద్దమ్మవ్వకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, మహా మంగళహారతులు నిర్వహించారు. కాగా గురువారం సాయంత్రం రథోత్సవం ఉంటుందని ఎమ్మెల్యే శ్యాంబాబు రానున్నారనీ నిర్వాహకులు తెలిపారు.

సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కౌలు రైతుల రక్షణకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని రైతు సంఘం సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, గౌరవాధ్యక్షుడు కారన్న, కార్యదర్శి సిద్దు, సీపీఐ కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు. కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడం, బ్యాంకు రుణాలు అందకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావడం లేదన్నారు. షరతులు లేకుండా రూ.2లక్షల పంట రుణాలను అందజేయాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. నాగిరెడ్డి, ఉచ్చన్న, రాజప్ప పాల్గొన్నారు.

పన్నులు చెల్లిస్తేనే పంచాయతీల అభివృద్ధి



చెత్తబుట్టలను అందిస్తున్న ఎంపీడీవో

తుగ్గలి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పన్నులు చెల్లిస్తేనే పంచాయితీలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో విశ్వమోహన్, ఈవోఆర్డీ శ్రీహరి అన్నారు. బుధవారం టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట్రాముడు, ఇన్‌చార్జి ఎంపీపీ ఎర్రనాగప్ప, చేతుల మీదుగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు చెత్త బుట్టలను అందించారు. చెత్తను వేరు చేసి ఉంచాలని, పన్నులు చెల్లించిన వారికి ఈ బుట్టలను పంపిణీ చేస్తామన్నారు. తిమ్మయ్య చౌదరి, తిరుపాల్‌నాయుడు, వెంకటస్వామి, మధుబాబు, పంచాయతీ కార్యదర్శులు నారాయణస్వామి, రాజునాయక్, గోపాల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐడీ ఉంటేనే రైతులకు పథకాలు



ఐడీ నెంబర్లను నమోదు చేస్తున్న ఏడీఏ, ఏవో

ఆదోని రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉంటేనే రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయని ఏడీఏ బి.బాలవర్ధరాజు, ఏవో ఆశోక్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కపటి, పెసలబండ గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. భూమి ఉన్న రైతుకు విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఇవ్వనుందని, ఈ గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు తీసుకెళ్ళి ఐడీ నెంబరును నమోదు చేసుకోవాలన్నారు.

'పది'లో ప్రతిభ చూపాలి

మద్దికెర, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సీఆర్ దాస్, జిల్లా పారా రాఘవేంద్ర సేయింయారు. బుధవారం ఎస్సీ కాలనీలో విద్యార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేవారికి బండారు తిమ్మయ్య స్వచ్ఛంద సంస్థ తరఫున నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

లాలు స్వామి ఉరుసు



దర్గాలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

క్రిష్ణగిరి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిట్యాల తాతా లాలు స్వామి ఉరుసును బుధవారం భక్తులు నిర్వహించారు. ఉదయం దర్గాలో ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆడపడచులతో కోళాహళంగా కనిపించింది. ఎస్సై మల్లికార్జున బందోబస్తు నిర్వహించారు. కాగా నేడు కిస్తీ, ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

కార్యదర్శిగా ప్రమీల

చిప్పగిరి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి):



చిప్పగిరి పంచాయతీ కార్యదర్శిగా ఎస్.ప్రమీలను నియమించినట్లు ఎంపీడీవో అల్లా బకాష్ అన్నారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ, ఇన్‌చార్జి కార్యదర్శిగా నిధులు నిర్వహిస్తున్న సురేంద్రను, నంచర్ల రెగ్యులర్ కార్యదర్శిగాను, బిల్డోన్ ఇన్‌చార్జి కార్యదర్శిగాను ఉన్నట్లు తెలిపారు. బంటనహాళ్ రెగ్యులర్ కార్యదర్శిగా ఉన్న ప్రమీల, ఇన్‌చార్జి కార్యదర్శిగి చిప్పగిరి, ఏరూరు, విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధి పనులు కల్పించకపోతే చర్యలు

తుగ్గలి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనులు కల్పించకపోతే చర్యలు తప్పవని ఏపీవో హేమసుందర్ హెచ్చరించారు. బుధవారం తుగ్గలిలో ఉపాధి సిబ్బందితో మాట్లాడుతూ వ్యవసాయ పనులు ముగిసిన గ్రాఆల్లో పనులు కల్పించాలని, పనులు చూపించకుంటే సిబ్బంది పై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి పనికి భువన్ ఫోటోతో పాటు ప్రతి పనిచేస్తున్న కూలీల ఫోటోలు తప్పనిసరి అన్నారు. పనులకు రాని వారి పేర్లను మస్టర్లలో చేర్పితే చర్యలు తప్పవన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిశారు

- పత్తికొండ, ఆదోని విద్యార్థుల ప్రతిభ



చెన్నకేశవ



కృష్ణ శ్రీ



కేఎం జయశ్రీ



కే పావని



దేవ హర్షిని



సంతోష్ కుమార్

99.987 పర్సెంటైల్

పత్తికొండ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన కె.చెన్నకేశవ జెఈఈ మెయిన్స్‌లో 99.987 పర్సెంటైల్ సాధించాడు. తల్లిదండ్రులు హెల్త్ అసిస్టెంట్ రమేష్, కళ్యాణి తమ కుమారుడు ప్రతిభ చూపడంతో ఆనందం వ్యక్తం చేశారు.

ఆదోని విద్యార్థుల ప్రతిభ

ఆదోని అగ్రికల్చర్: ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్‌ఐటీ ప్రవేశాలకోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గతనెలలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ తొలివిడత ఫలితాలను మంగళవారం సాయంత్రం విడుదల చేశారు. ఆదోని అక్షర శ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటారు. బి కృష్ణ (97.81%), కేఎం, జయశ్రీ (86.94%), కే పావని (84.63%), దేవా హర్షిని (81.23%), సంతోష్ కుమార్ (80.66%) శాతం మార్కులు సాధించారని డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు.

జూటూరులో శనగ దిగుబడి దగ్ధం

- రైతుకు రూ.2.50 లక్షల నష్టం



దగ్ధమైన పప్పుశనగ దిగుబడి వద్ద రైతు

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జూటూరు గ్రామానికి చెందిన హరిజన రాజప్ప రైతు ఐదెకరాల్లో శనగ సాగు చేశాడు. దిగుబడిని నిల్వచేసి, వామిగా చేర్చాడు. బుధవారం నూర్పిడి చేయాల నుకున్న సమయంలో పంట అగ్నికి దగ్ధమై బూడిదపాలైందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

బాధిత రైతును ఆదుకోవాలి: టీడీపీ

రైతును ఆదుకోవాలని మాజీ సర్పంచ్ టీడీపీ నాయకులు ఈశ్వరప్ప, భాస్కర్ రెడ్డి కోరారు. బుధవారం రైతు కుటుంబంతో కలిసి తహసీల్దార్ రమేష్‌కు వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన తహసీల్దార్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు



స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి జయరాం

ఆలూరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని రాజమ్మ ఐటీఐ కళాశాల వెనుక వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు బుధవారం మాజీ మంత్రి, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్థలాన్ని పరిశీలించారు. విగ్రహాన్ని త్వరలోనే ఏర్పాటు చేసి సీఎం చంద్రబాబు, మంత్రుల చేత ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంత్రి సోదరులు శ్రీనివాసులు, నారాయణ స్వామి పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి చట్టాలు తేవాలి

ఆలూరు, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి ప్రభుత్వం చట్టాలు తీసుకురావాలని రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భూపేష్, సీపీఐ కార్యదర్శి రామాంజినేయులు రైతు సంఘం, మండల కార్యదర్శి చాపల గోపాల్, వెంకటేశులు కోరారు. బుధవారం ఏడీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మికి కలసి వినతిపత్రం అందించారు. కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారన్నారు. కోస్తాలో 80 నుంచి 90శాతం, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70 శాతం కౌలు రైతులు ఉన్నారన్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేల పెట్టుబడి సాయం అందించాలని, పంటలకు బీమా పథకాన్ని వర్తింపజేయాలన్నారు.

అగ్రిల్యాబ్ సేవలపై ప్రచారం చేయాలి

ఆగ్రి ల్యాబ్ ద్వారా రైతులకు అందించే సేవలపై గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి జేడీకి కలసి విన్నవించారు.

శాంతి హోమాలు

మద్దికెర, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక మద్దమ్మకుంట గ్రామాన వెలసిన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో వైభవంగా శాంతి హోమాలు నిర్వహించారు. బుధవారం నిర్వాహకులు విజయ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో మూలవిరాట్ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో గ్రామ శాంతి కోసం హోమాలను నిర్వహించారు.

రైతులకు యూనిక్ కోడ్ తప్పనిసరి: జేడీఏ

పత్తికొండ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రైతులందరికీ యూనిక్‌కోడ్ తప్పనిసరి అని జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి అన్నారు. మంగళవారం పత్తికొండ ఆర్‌బీకే-2, 3 సెంటర్లలో యూనిక్‌కోడ్ నమోను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆధార్ ఎంత అవసరమో రైతుకు యూనిక్‌కోడ్ అంతే అవసరమని గుర్తించాలన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వపథకాలు పొందాలన్నా, పంట నష్టపరిహారం కావాలన్నా ఈ నెంబర్‌తోనే రైతులను గుర్తిస్తారన్నారు. ఏవో వెంకట్రాముడు సిబ్బంది రియాజ్, శ్రీనాథ్, సావిత్రి, రదాబాయి తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

వెల్దుర్తి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీడీవో సుహాసినమ్మ సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గుండెపోటుకు గురైన వారికి ప్రభుత్వం తీసుకుంటున్న స్టెమీ చికిత్స విధానం గురించి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో తిరుమలేశ్‌గౌడు, ఈఓఆర్డీ రవికిశోర్, ఈఓ లక్ష్మీనాథ్, డాక్టర్లు సాహిత్య, మధుసూదన్‌రెడ్డి, రంగస్వామి పాల్గొన్నారు.

స్థలాలపై సర్వే

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీ లేఅవుట్లపై సర్వే చేస్తున్నట్లు తహసీల్దార్ రమేష్ తెలిపారు. మండలంలో 15 లేఅవుట్లు ఉన్నాయని అనర్హులైన లబ్ధిదారులను గురించి, అనర్హుల పట్టాలను రద్దుచేయాలని కలెక్టర్‌కు సిఫారసు చేస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ధ్యేయం



మాట్లాడుతున్న తుగ్గలి నాగేంద్ర, బత్తిన

తుగ్గలి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, కార్యదర్శులు బత్తిన వెంకట్రాముడు, తిమ్మయ్య చౌదరి అన్నారు. బుధవారం తుగ్గలి నాగేంద్ర స్వగృహంలో విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని కూడా వైసీపీ చేయలేదని, టీడీపీ వచ్చిన ఏడు నెలల్లోపే అభివృద్ధి పనులను చేస్తున్నామన్నారు. పోలవరం, అమరావతితో పాటు గ్రామాలన్నీ అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్యాంబాబు కృషి చేస్తున్నారని, ఫ్యాక్టరీల ఏర్పాటుకు ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి పందికోన రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల ద్వారా నీటి సమస్య రాకుండా చేస్తామన్నారు. అభివృద్ధి జరగలేదని వైసీపీ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. టీడీపీ గురించి మాట్లాడే ముందు మీ ప్రభుత్వంలో ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకట స్వామి, చంద్రశేఖర్ యాదవ్, సర్పంచులు ఓబులేసు, రవి, మాజీ సర్పంచ్ లింగమయ్య ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 4 శాతం నిధులు మాత్రమే కేటాయించడం అన్యాయమని పీడీఎస్‌యూ అధ్యక్షుడు అఖండ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ఆవరణలో ఈనెల 14న నెల్లూరులో నిర్వహించనునన వీలీన మహాసభ గోడపత్రికలను విడుదల చేశారు. విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ విద్యా విధానంలో యూజీసీని సవరిస్తూ రాష్ట్రాల హక్కులను దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు మొండిచేయి చూపించిందని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 8నెలలు కావస్తున్న హామీలను నెరవేర్చకపోవడం అన్యాయం అన్నారు. తల్లికి వందనం, డీఎస్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, శీరిష వర్షిని, అఖిల, పవిత్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిర్వాహకులు

14న బండలాగుడు పోటీలు

మద్దికెర, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో మదమాంబ రథోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. బుధవారం డి.శ్రీనివాసులు, కవిరెడ్డి గోపాల్, ఆకుల ఖాజావలి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ నెల 14న పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహిస్తామని అన్నారు. మొదటి బహుమతి రూ.60,116లు, రెండో బహుమతి రూ.40వేలు, మూడో బహుమతి, రూ.30వేలు, నాలుగో బహుమతి రూ.20వేలు, 5వ బహుమతి రూ.10వేలు, ఆరో బహుమతి రూ.5వేలు ఇవ్వస్తామని, రూ.500లు ప్రవేశ రుసుం చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9849409827, 88776577702 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

గడ్డి లారీకి మంటలు

- అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

పత్తికొండ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన రాంమూర్తిగౌడ్ వాహనంలో నంద్యాల నుంచి గడ్డిరో తీసుకువచ్చి గ్రామాల్లో విక్రయిస్తుంటాడు. గడ్డి కావాలని పత్తికొండ మండలం చందోలి గ్రామ రైతులు కోరడంతో గ్రామంలో లోడ్‌తో డ్రైవర్ శ్రీనివాసులును చందోలికి పంపాడ. అయితే పత్తికొండ సమీపంలోని చందోలి టర్నింగ్‌వద్ద విద్యుత్ తీగలు తగలి గడ్డి లంటుకుంది. అగ్నిమాపక సిబ్బంది చేరుకని మంటలను అదుపుచేశారు. రూ.1.5 లక్షల నష్టం వాటిల్లిందని యజమాని రామ్మూర్తిగౌడ్ తెలిపాడు.

దరఖాస్తు చేసుకోండి

వెల్దుర్తి టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మి తెలిపారు. వెల్దుర్తి బాలికల గురుకుల విద్యాలయంలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మార్చి 6 వరకు అవకాశముందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రమణీయంగా రథోత్సవం





బాపురంలో సాగుతున్న రథోత్సవం, పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి

హాలహర్వి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాపురం గ్రామంలోని బసవేశ్వరస్వామి రథోత్సవం రమణీయంగా కొనసాగింది. నిర్వాహకులు తిమ్మారెడ్డి, మృత్యుంజయ గౌడ్, సోమశేఖరయ్య స్వామి, పచ్చరపల్లి ప్రహ్లాదరెడ్డి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఎస్సై చంద్ర బందోబస్తు నిర్వహించారు.

బలదూరు గ్రామంలో..

ఆదోని రూరల్: మండలంలోని బలదూరు గ్రామం రేణుకా ఎల్లమ్మ రథోత్సవం బుధవారం నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున నైవేద్యాలు సమర్పించారు

వైభవంగా చెన్నకేశవుని రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

దేవనకొండ, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కౌలుట్ల చెన్నకేశవుని రథోత్సవం బుధవారం వైభవంగా సాగింది. కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులోని కౌలుట్ల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం ప్రత్యేక పూజలు,విష్ణు సహస్ర నామార్చన, విశేష అలంకరణ, గజవాహన ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు, వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బొజ్జమ్మ పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారి వీరయ్య తెలిపారు. మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, కన్వీనర్ విజయ్ భాస్కర్‌గౌడ్, వైకుంఠం శివప్రసాద్, పాల్గొన్నారు. సీఐ వంశీనాథ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

నదిచాగిలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న రాఘవేంద్రరెడ్డి

కౌతాళం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని నదిచాగి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గాదేవి దేవాలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక హోమాలను జరిపించారు. టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, మండల నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరికి గ్రామ పెద్దలు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. వీరి వెంట టీడీపీ మండల అధ్యక్షుడు ఉలిగయ్య, రైతు విభాగం రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు అడివప్పగౌడ్, వెంకటపతిరాజు నాయకులు సురేష్ నాయుడు, రాజానందులు ఉన్నారు.

ఆలోచనలకు పదును పెట్టాలి

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి ఆలోచనలకు పదును పెట్టాలని డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణ శివార్లలోని ఆదోని రోడ్డులో ఉన్న విశాలగార్డెన్‌లో యునైటెడ్ వే ముంబాయి ప్రగతి ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. జిల్లాలోని ఎమ్మిగనూరు, గూడూరు, మద్దికెరతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు రూపొందించిన పలు రకాల సైన్స్‌కు సంబంధించి నమూనాలను ప్రదర్శించారు. ఎగ్జిబిషన్‌ను డిప్యూటీ డీఈవో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ స్వీయ వ్యక్తీకరణ, చాతుర్యమైన శక్తివంతమైన వేడుక అన్నారు. కేవలం సైన్స్ ఫెయిర్ కాదని కలలు కని చేయగలిగేలా యువ మనస్సులను మనం శక్తివంతం చేస్తే ఏమి జరుగుతుందో ఇది ఒక సంగ్రాహవలోకనం అన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ, యునైటెడ్‌వే ముంబాయి చీఫ్ ఎగ్జిక్యూటీవ్ అధికారి జార్జీవ కారా, ఉపాధ్యాయురాలు స్వరూపా పాల్గొన్నారు.

నర్సింగ్ హోమ్‌ను సీజ్ చేయాలి



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్ యాజమాన్యం రోగులను, గర్భిణుల పరీక్షల ఫీజు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ, బీసీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. బుధవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్‌లో పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ, బీసీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్, మహేంద్రబాబు, ఉదయ్ మాట్లాడుతూ పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో ఉన్నటువంటి ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో గర్భిణుల నుంచి పెద్ద మొత్తంలో వైద్య పరీక్షల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నా వైద్యశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోని తీరుపై విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎంపీలకు, ఆశా వర్కర్లకు కమీషన్లు ఎరవేసి ప్రజలను ఆసుపత్రికి రప్పిస్తున్నారన్నారు. రోగుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి బిల్లులు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌ను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నరసింహారెడ్డి, అర్జున్, బాషా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు, మహిళలు

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని మైనార్టీ కాలనీలో ఉన్న టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, సీపీఐ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మహిళలతో కూరగాయల మార్కెట్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేసీ జబ్బార్, దాదావలి, తిమ్మగురుడు, మల్లికార్జునగౌడు, రవి, నరసింహులు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి

ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పీడీఎస్‌యూ విలీన సభను జయప్రదం చేయాలని ఆసంఘం నాయకులు కోరారు. బుధవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విలీన సభ పోస్టర్లను పట్టణ కార్యదర్శి నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14న నిర్వహిస్తున్న సభను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిరణ్, రాకేష్, అబ్దుల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచరాదు

గోనెగండ్ల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఇతర ప్రాంతాలకు బతుకుదెరువు కోసం వెళ్లే వలస కూలీలు ఇళ్లల్లో విలువైన వస్తువులు ఉంచరాదని గోనెగండ్ల సీఐ గంగాధర్ సూచించారు. బుధవారం సీఐ మాట్లాడుతూ బతుకుదెరువు కోసం వెళ్లే కూలీలు కొన్ని ప్రత్యేక శ్రద్ధలు తీసుకుంటే ఎంతో మంచిదన్నారు. వలసలు వెళ్లే వారి ఇళ్లల్లో డబ్బులు, బంగారం నగలు ఉంచుకోరాదని, అలా కాకుండా ధాన్యం, ఇతర విలువైన వస్తువులు ఉన్నట్లయితే ఇంటి దగ్గర ఒకరిని కాపలాగా ఉంచాలని సూచించారు. చాలా రోజులు వలస వెళ్తే ఇంట్లో సీసీ కెమారా లేదా అలారం ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

కోసిగి ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): కోసిగిలోని మార్కెండేయ ఆర్‌కే కంటి వైద్యశాల ఎమ్మిగనూరు ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్య నిపుణుడు హేమంత్ కుమార్ తెలిపారు. వైద్య శిబిరాన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి ఆర్‌కే కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తామన్నారు.

ఉద్యోగాలు చేయాలనుకుంటున్నారా లేదా?

● రైతులకు, ప్రజలకు న్యాయం చేయడమే రెవెన్యూ శాఖ ముఖ్య ఉద్దేశం
● రెవెన్యూ సిబ్బంది పై జేసీ నవ్య ఆగ్రహం

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖలో ఉద్యోగాలు చేయాలనుకుంటున్నారా..లేదా.. రైతులు, ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించడంలేదంటూ జాయింట్ కలెక్టర్ నవ్యా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కడిమెట్ల గ్రామంలో రీ సర్వేను పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మీరు ఉద్యోగాలు చేయాలనుకుంటున్నారా..లేదా.. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. జిల్లాలోనే రైతులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే స్థానంలో ఎమ్మిగనూరు రెండో స్థానంలో ఉండడం ఏమిటని ప్రశ్నించినట్లు తెలిసింది. ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని తీవ్రస్థాయిలో అధికారులను హెచ్చరించారు. కొన్ని గ్రామాల్లో పనిచేస్తున్న వీఆర్వోలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తు న్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇది మంచి పద్ధతి కాదని, మరొకసారి ఇలాంటి ఫిర్యాదులు తమ దృష్టికి వస్తే సహించేదిలేదని మండిపడ్డారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జేసీ మాట్లాడుతూ రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో అవినీతికి చోటు లేకుండా సేవలను అందిస్తామన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్, తహసీల్దార్ శేషఫణి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన బియ్యాన్ని ఎందుకు ఇలాగే ఉంచారు?

సీజ్ చేసిన బియ్యాన్ని ఎందుకు ఇలాగే బస్తాల్లో ఉంచారని జాయింట్ కలెక్టర్ నవ్యా ప్రశ్నించారు. బుధవారం ఎమ్మిగనూరుకు వచ్చిన ఆమె ముగతి సమీపంలో ఉన్న బియ్యం గోడౌన్‌ను పరిశీలించారు. గోడౌన్ అధికారిలతో మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఉన్న బియ్యాన్ని ఇలా ఉంచితే ఎలా.. ఈ బియ్యాన్ని పేదలకు అందజేసేందుకు ఎందుకు తమను సంప్రదించలేదంటూ మండిపడ్డారు. మూడు నెలలుగా బియ్యం సరఫరా వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇందుకు గోడౌన్ సిబ్బంది సమాధానం చెప్పలేకపోయారు.



సీఎల్ఎస్ గోడౌన్‌ను పరిశీలిస్తున్న జాయింటె కలెక్టర్ నవ్య

వినతుల వెల్లువ: ఎమ్మిగనూరుకు వచ్చిన జాయింట్ కలెక్టర్ నవ్యాకు రైతులు, ప్రజలు వినతులు ఇచ్చేందుకు క్యూ కట్టారు. అయితే స్థానిక అధికారులు మాత్రం బాధితులను అడ్డుకున్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూమి ఎక్కువగా ఉన్న రైతులకు తక్కువగా నమోదు చేశారని..తక్కువగా ఉన్న రైతులకు ఎక్కువగా నమోదు చేశారని ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ నాయకులు సత్యన్న, బాలరాజు వినతిపత్రం అందజేశారు. అలాగే నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు సుమాల చార్లెస్ రేషన్ బియ్యాన్ని ఎండీయూ వాహనాల ద్వారా ఇంటికి సరఫరా చేయడంలేదని, మంత్రాలయం మండలం విద్యుశాఖ ఏఈ మల్లయ్య, కాంట్రాక్టర్ రఘులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు నేపాల్ వినతిపత్రాలను అందజేశారు.

మంత్రాలయం: మండలంలోని చిలకలడోన, బూదూరు గ్రామాల్లో అసంపూర్తిగా నాసిరకంగా నిర్మించిన సీసీ రోడ్లను తనిఖీ చేసి పంచాయతీ రాజ్ ఏఈ మల్లయ్యను విధుల నుంచి తొలగించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు నాగ నేపాల్ డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మిగనూరు వచ్చిన జాయింట్ కలెక్టర్ నవ్యను కలిసి ఫిర్యాదు చేశారు. రోడ్ల పనులు పూర్తి కాకుండా మధ్యలోనే నిలిపివేసిన కాంట్రాక్టరు రఘుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నందవరం: నందవరం మండలంలోని రెయిన్‌బో పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ డిమాండ్ చేశారు. బుధవారం జాయింట్ కలెక్టర్ నవ్యకు వినతిపత్రం ఇచ్చారు. పాఠశాలకు సరైన అనుమతులు లేని వాహనాలు తిప్పుతున్నారన్నారు. ఈ విషయంపై ఎంఈవో, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదన్నారు. విచారించి చర్యలు తీసుకుంటామని జేసీ తెలిపారన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, సూర్య పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ గంపోత్సవం



రేణుకా ఎల్లమ్మను పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

కోసిగి ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మదేవి గంపోత్సవ వేడుకలు బుధవారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు మూర్తిగౌడు, కంఠ, బసవ గౌడు, అయ్యన్నగౌడు, శ్రీనివాసులుగౌడు, బసవేశ్వరగౌడు, ఉమేష్‌గౌడు, చంద్రగౌడుల ఆధ్వర్యంలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ దేవి గంపోత్సవ వేడుకలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా దొరలచావిడి దగ్గరలోని అర్చకులు ఇంటి నుంచి రేణుకా ఎల్లమ్మ బంగారు ప్రతిమను నూతన గంపలో ఉంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకవచ్చారు. ఆలయ గర్భగుడికి కోసిగికి చెందిన సుందర్‌రాజు దొర దంపతులు వెండి తోరణం విరాళంగా అందజేశారు. వారిని అర్చకులు సన్మానించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. నేటి నుంచి రేణుకా ఎల్లమ్మ దేవి జాతర మహోత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్ పథకాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అధికారులు కోరారు. బుధవారం పట్టణంలోని స్థానిక సోమప్ప సర్కిల్‌లో విద్యుత్ అధికారులు ప్రజలకు పీయం సూర్యఘర్ పథకం గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఈ నాగేంద్ర ప్రసాద్, ఈఈ విజయరాజు మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ పథకాన్ని వాడితే తక్కువ ఖర్చుతో విద్యుత్ వినియోగం చేసుకొని డబ్బుని అదా చేసుకోవచ్చని అన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందన్నారు. ఇందుకు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ ఉమాపతి, ఏఈ ప్రసన్నరాజ్ పాల్గొన్నారు.

రమణీయం ప్రహ్లాదరాయల వెండి రథోత్సవం



వెండి రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు వెండి రథంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. బుధవారం మాఘమాస భారతి పౌర్ణమి శుభదినం పురస్కరించుకుని పండితులు బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండిరథాన్ని వివిధ పుష్పాలతో చూడ ముచ్చటగా అలంకరించారు. ప్రహ్లాదరాయలను రథంపై అధిష్టించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజల సేవ నిర్వహించారు.

బాలుర హాస్టల్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న సాయి ఉదయ్

గోనెగండ్ల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రభుత్వం బాలుర హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి ఉదయ్ డిమాండ్ చేశారు. బుధవారం మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ విద్యార్థుల్లో చైతన్యం నింపుతున్నామన్నారు. పేద విద్యార్థుల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విద్యారంగానికి కాషాయ రంగు పూసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. విద్యావ్యవస్థపై రాష్ట్ర హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా రంగస్వామి, కార్యదర్శిగా పవన్‌తేజ, మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, వినయ్, ఓంకార్, రియాజ్, శ్రీను పాల్గొన్నారు.

గిరకలాగుడు పోటీల్లో సత్తా చాటిన ఎద్దులు

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని సంతనాగలాపురం గ్రామంలో దస్తగిరిస్వామి ఉరుసు సందర్భంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర గిరకలాగుడు పోటీలో హాలహర్వి వృషభాలు సత్తా చాటాయి. ఈ పోటీల్లో ఆయా ప్రాంతాల నుంచి మొత్తం 14 జతలు ఎద్దులు పాల్గొన్నాయి. ఇందులో నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన ఈరన్న, గుడికల్లు గ్రామానికి చెందిన రామయ్య, మాచాపురం సురేంద్ర, గుడికల్లు రామయ్య, హరినాథ్‌రెడ్డి ఎద్దులు బహుమతులను కైవసం చేసుకున్నాయి. గెలుపొందిన వృషభరాజుల యజమానులకు జనసేనా నాయకులు సప్పోగు భాస్కర్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌రాజేష్, జశ్వంత్ కుమార్‌రెడ్డి, నాయుడు, జయకృష్ణ, హరి, జయరాము లు పాల్గొన్నారు.

కనకవీడులో గడ్డివామి దగ్ధం

నందవరం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కనవీడు గ్రామంలో గడ్డివాము బుధవారం దగ్ధమైంది. రైతు బసవ తన పశువుల కోసం గ్రామ శివార్లలో శనగపొట్టు, గడ్డి వాములను ఏర్పాటు చేసుకున్నాడు. ప్రమాదవశాత్తు గడ్డికి నిప్పంటుకోవడంతో మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన గ్రామస్థులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రూ.50వేల ఆస్థినష్టం జరిగింది. రైతును ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి జాతర

కౌతాళం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో వెలసిన తొంటధార్య మఠంలో గురువారం నుంచి స్వాముల వారి 79వ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మఠాధిపతి సిద్ధలింగ మహాస్వాములు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొంటధార్య స్వాముల వారి జాతర ఉత్సవాలు పదిరోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. మఠంలో ప్రతిరోజు సాయంత్రం 7గంటలకు పురాణ ప్రవచనాలు ఉంటాయని, చివరి రోజు స్వామి వారి రథోత్సవం భక్తుల సమక్షంలో నిర్వహిస్తామని తెలిపారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అమ్మాయిలు చదువుకోవాలి: ఎస్పీ

ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): అమ్మాయిలు చదువుకుంటే ఆ కుటుంబం బాగుపడుతుందని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. బుధవారం పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాలను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్, రిటైర్డ్ ఐజీ ఇక్బాల్ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ అమ్మాయిలు చదువుకుంటే ఆర్థికంగా కుటుంబానికి అండగా నిలబడుతుందన్నారు. అమ్మాయిలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఆకతాయిలు ఈవ్‌టీజింగ్ చేస్తే పోలీసులకు సమాచా రం ఇవ్వాలని సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. సమావేశంలో హెచ్ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో ఎస్పీ

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామిని ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం దర్శించుకున్నారు. మహాముఖ ద్వారం వద్ద మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహామూర్తి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. మఠం పండితులు మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. ఆయన వెంట ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు, మంత్రాలయం ఎస్ఐ శివాంజల్, ఎస్పీ ఎస్ఐ వేణుగోపాలరాజు, హెడ్ కానిస్టేబుల్ రాఘవేంద్ర ఉన్నారు.

కోసిగి: విద్యార్థులు పదవ తరగతిలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. బుధవారం కోసిగిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ బాలుర ఉన్నత పాఠశాలను రిటైర్డు ఐజీ మహ్మద్ ఇక్బాల్‌తో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి మెయిన్ దినపత్రికలో కర్నూలు పల్లెలు ఖాళీ, ప్రభుత్వ బడుల్లో తగ్గుతున్న హాజరు శాతం అనే కథనం తమను కలిచివేసిందన్నారు. కోసిగి మండలం కర్ణాటకకు బార్డర్‌లో ఉండటంతో పూర్తిగా వెనుకపడిందని, విద్యార్థులు కూడా తల్లిదండ్రుల వెంట వలసల బాటపడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు మండలంలో విద్యార్థులు వలసలు వెళ్లకుండా చదివించాలన్నారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్పీ కోసిగి పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేశారు. ఎస్పీ వెంట ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు, కోసిగి సీఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్, బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఎస్పీని సన్మానించారు.



పాఠశాలను పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

సిద్ధారుడ మహా స్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కోసిగి ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఉరుకుంద రోడ్డులో వెలసిన సిద్ధారుడ మహాస్వామి రథోత్సవం బుధవారం వైభవంగా సాగింది. మూడు రోజులుగా సద్గురు అరుడజ్యోతి శాంతాశ్రమంలో సద్గురు సిద్ధారుడ 9వ వార్షికోత్సవ జాతర జ్ఞాన దాసోహ కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా మహాస్వామికి అభిషేకం, సహస్ర బిల్వార్చన మహా మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. హుబ్లీ పీఠాధిపతి అభినవ సిద్ధారుడ స్వాములు ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించారు. సాయంత్రం మహాస్వామి రథాన్ని లాగారు. వేడుకలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సిద్ధారుడ శాంతాశ్రమం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అడవులను సంరక్షించుకోవాలి

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): అడవులను ప్రతి ఒక్కరూ సంరక్షించుకోవాలని ఎంపీడీవో బంగారమ్మ అన్నారు. బుధవారం ఎంపీపీ సమావేశ భవనంలో అపార్డ్ సంస్థ(ఎఫ్ఈఎస్) ఆధ్వర్యంలో అడవుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అడవులను పరిక్షించుకుంటే పర్యావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. ఏపీవో విజయ్‌మోహన్, సీఎల్ఆర్‌సీ కో-ఆర్డినేటర్ సుజాతమ్మ, అపార్డ్ సంస్థ కోఆర్డినేటర్ అఫియా, వీరేష్ పాల్గొన్నారు.

వైభవంగా మాఘ పౌర్ణమి పూజలు

గోనెగండ్ల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మాఘ మాసంలో పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఈశ్వరదేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని గోనెగండ్ల, గాజులదిన్నె, కులుమాల, అలువాల, హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు, చిన్ననేల టూరు, వేముగోడు, గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం గ్రామాల్లో శివనామస్మరణతో దేవాలయాలు మారుమోగాయి. శివమాల స్వీకరించిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత ఈశ్వరదేవాలయంలో వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం భజన నిర్వహించారు.

బోరు ఏర్పాటు

ఎమ్మిగనూరు , ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 9వ వార్డులో బుధవారం మున్సిపల్ అధికారులు బోరును ఏర్పాటు చేశారు. టీడీపీ వార్డు ఇన్‌చార్జి కటారి రాజేంద్ర కాలనీలో నెలకొన్న నీటి సమస్యను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే నీటి సమస్యను పరిష్కరించేందుకు బోరును ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించడంతో బోరు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు టీడీపీ కార్యకర్తలు ఇబ్రహీం, రఘు, అనీల్‌కుమార్, బడేసాబ్, కళ్యాణ్, మూర్తిలు పాల్గొన్నారు.

వైభవంగా ఆరాధనోత్సవాలు



గ్రంథం ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి పూర్వపు పీఠాధిపతులు యదవేంద్రతీర్థుల ఆరాధనోహోత్సవాలు వైభవం గా నిర్వహించారు. తెలంగాణలోని కృష్ణానది ఒడ్డున ముడుమాల గ్రామ సమీపంలో వెలసిన యదవేంద్రతీర్థుల బృందావనానికి బుధవారం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథాన్ని ప్రారంభించారు. మఠం అధికారులు ద్వారపాలక అనంతస్వామి, ప్రకాషాచార్, రంగాచార్, పవనాచార్ తదితరులు పాల్గొన్నారు.

మఠంలో సత్యనారాయణస్వామి వ్రతం: వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం భారతి పౌర్ణమి శుభసందర్భాన్ని పురస్కరించుకుని పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆశీస్సులతో ప్రవచన మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు శేషవస్త్రం, ఫల పుష్ప మంత్రాక్షితలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎల్లెల్సీలో పశువుల మృతదేహాలు

● కలుషితమవుతున్న నీరు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి1 2(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండలంలో ప్రవహించే ఎల్లెల్సీ నీరు కలుషితం అవుతోంది. ఎగువ ప్రాంతంలో ప్రవహించే కాలువలో పశువుల మృతదేహాలు లభ్యమవుతుండడంతో స్థానిక ప్రజలు, రైతులు ఆ నీటిని తాగాలంటేనే ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి సమీపం లో ప్రవహించే ఎల్లెల్సీలో లేగదూడ, పశువుల మృతదేహాలు తేలియాడుతూ కనిపించాయి. ఈ నీటిని ఎమ్మిగనూరు పట్టణంతోపాటు కడివెళ్ల, కందనాతి, మసీదుపురం, మాస్‌మాన్‌దొడ్డి తదితర గ్రామాలతో పాటు గోనెగండ్ల మండలంలోని ఆయా గ్రామాలకు తాగేందుకు అధికారులు సరఫరా చేస్తున్నారు. అంతేగాక ఈ నీటిలో గోనెగండ్ల గాజులదిన్నె ప్రాజెక్టులోకి విడుదల చేసి అటు తర్వాత కర్నూలు ప్రాంతం వరకు సాగు, తాగునీటికి వినియోగించుకుంటున్నారు. జీవాల మృతదే హాలు కాలువలో తేలియాడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అంతేగాక ప్రస్తుతం శివస్వాములు శివ దీక్ష చేసుకొని రోజు తెల్లవారు జామునే ఎల్లెల్సీలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ జీవుల మృతదేహాలను చూసిన కొందరు ఎల్లెల్సీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం కాలువను పర్యవేక్షించాల్సిన ఎల్లెల్సీ అధికారులు ఏమి చేస్తున్నారంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తుండడం గమనార్హం. ఇప్పటికైనా స్థానిక ఎల్లెల్సీ అధికారులు స్పందించి ఎల్లెల్సీ నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అమ్మవారికి డమరుకం సమర్పణ

గోనెగండ్ల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన గోనెగండ్ల, పెద్దమరివీడు గ్రామాల మధ్య వెలసిన రేణుకా ఎల్లమ్మ దేవతకు మాఘపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోనెగండ్లకు చెందిన ఫార్మసిస్టు కృష్ణకుమార్ దంపతులు, ప్రదీప్ దంపతులు డమరుకం సమర్పించారు. గ్రామం నుంచి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి డమరుకం సమర్పించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ సంఘం నాయకులు నాగేశ్వరరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.